# SAI BABA
# PUJA VIDHI

(SAGUNOPASANA)
(AS OBSERVED AT SHIRDI SANSTHAN IN TELUGU SCRIPT AND TELUGU TRANSLATION

# శ్రీ సాయిబాబా పూజా విది
(సగుణోపాసన)

శిరడీలో జరుపునట్లు తెలుగు లిపిలో
మరియు తెలుగు అనువాదముతో



# Shri Saibaba Puja Vidhi
(Sagunopasana)

As observed at Shirdi Sansthan
In Telugu script & Telugu Translation

# శ్రీ సాయిబాబా పూజా విధి

## శ్రీ సాయినాథ సగుణోపాసన



శ్రీ సాయిబాబా సంస్థానము
శిరిడీ

శ్రీ శిరిడి సాయిబాబా సంస్థానము, శిరిడీ
SRI SAI BABA SANSTAN, SHIRDI

# SRI SAI BABA PUJA VIDHI

## (Sri Sainath Sagunopasana)



| | | | |
|---|---|---|---|
| మొదటి ప్రచురణము | : | 3000 కాపీలు | 1974 |
| రెండవ ప్రచురణము | : | 5000 కాపీలు | 1980 |
| మూడవ ప్రచురణము | : | 5000 కాపీలు | 1983 |
| నాలుగవ ప్రచురణము | : | 10000 కాపీలు | 1987 |
| ఐదవ ప్రచురణము | : | 10000 కాపీలు | 1988 |
| ఆరవ ప్రచురణము | : | 25000 కాపీలు | 1991 |
| ఏడవ ప్రచురణము | : | 50000 కాపీలు | 1993 |
| ఎనిమిదవ ప్రచురణము | : | 25000 కాపీలు | 1997 |
| తొమ్మిదవ ప్రచురణము | : | 50000 కాపీలు | 1998 |
| పదవ ప్రచురణము | : | 50000 కాపీలు | 2000 |
| పదవ ప్రచురణము | : | 50000 కాపీలు | 2000 |
| పదకొండవ ప్రచురణము | : | 100000 కాపీలు | 2002 |

తెలుగు లిపి మరియు అర్థముతో సహా తెలుగులో వ్రాసినవారు
శ్రీ. డి. వేంకటేశ్వర శర్మ, యమ్. ఏ., బియిడి. సంస్కృతోపన్యాసకులు,
గవర్నమెంటు కాలేజి, హైదరాబాద్ (ఆం.ప్ర.)
ప్రచురణ కర్తలు శ్రీ సాయిబాబా సంస్థానము, శిరిడి. :

*Published by*
**Executive Officer,**
**SHRI SAI BABA SANSTAN OF SHIRDI**
Shirdi Pin - 423109. Dist. Ahmednagar (Maharashtra)

*Printed by*
***Cherry Offset Printing & Packaging Pvt. Ltd.,***
M.I.D.C., Chincholi, Solapur-413005
Phone (0217) 629500, 357229, 357716

**Price : Rs. 6/-**



శ్లో ॥ గోదావర్యా ప్రవాహో విలసతి
యదుదక్ పార్శ్వతో యోజనైకమ్
ప్రాదుర్భూతాత్మ భూత్యా
నిషజనితమహో శీలధీక్షేత్రధామ్ని
సర్వజ్ఞానీయ వృందై ర్వివిధ జనపదా
దాగతై స్తూయమానః పూర్ణబ్రహ్మైన
సాక్షాద్వి జయంతి భువనం
పావయన్ సాయినాథః॥

గోదావరి నది ప్రవాహమునకు ఉత్తర భాగమున 8 మైళ్ళ దూరములో శీలధి (శిరిడీ) అను క్షేత్రమున ఆత్మైశ్వర్యముతో, సర్వజ్ఞానులచేత, వివిధ భక్తులచేత స్తుతింపబడుచున్నా పూర్ణ బ్రహ్మస్వరూపుడగు శ్రీ సాయినాథుడు సాక్షాత్కరించి (ఉద్భవించి) భూమండలమును పావనము చేయుచున్నాడు.

# శ్రీ సాయిబాబా ఏకాదశ సూత్రములు

1) శిరిడీ ప్రవేశమే సర్వ దు:ఖ పరిహారము

2) ఆర్తులైన నేమి నిరుపేదలైన నేమి ద్వారకామాయి ప్రవేశమొనరించినంతనే సుఖ సంపదలు పొందగలరు

3) ఈ భౌతిక దేహానంతరము నేనప్రమత్తుడను

4) నా భక్తులకు రక్షణా నా సమాధినుండియే వెలువడుచుండును

5) నా సమాధినుండియే నా మనుష్య శరీరము మాట్లాడును

6) నన్నాశ్రయించిన వారిని శరణుజొచ్చిన వారిని రక్షించుటయే నా కర్తవ్యము

7) నా యందెవరికి దృష్టియో వారి యందే నా కటాక్షము

8) మీ భారములను నా పై పడవేయుడు. నేను మోసెదను

9) నా సహాయముగాని, నా సలహాను గాని, కోరిన తక్షణ మొసంగ సంసిద్ధుడను

10) నా భక్తుల ఇంట 'లేమి' యను శబ్దమే పొడసూపదు

11) నా సమాధి నుండియే నేను సర్వకార్యములు నిర్వహింతును

# విషయ సూచిక


కాకడ ఆరతి (మేలుకొలుపు ఆరతి ప్రార్థన)........................ 2-15

మంగళ స్నానము (అభిషేకము) ........................................ 17

శ్రీగణపత్యథర్వశీర్షము.................................................. 18-22

పురుష సూక్తము .......................................................... 23-28

శ్రీ సూక్తము.................................................................. 29-36

సంస్థానాభిషేకార్చనము................................................ 37-44

శ్రీసాయినాథ అష్టోత్తర శతనామావళి .............................. 44-48

శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామావళి .................................. 49-52

మధ్యాహ్న ఆరతి ........................................................ 53-66

ధూప్ (సంధ్యా) ఆరతి (కార్యక్రమము సూచిక) .................... 67-70

శేజారతి ప్రార్థన.......................................................... 71-78

శిరిడీ సంస్థానములో వివిధ ఉత్సవములు............................ 79

శ్రీ గణేశ ఆరతి ............................................................ 80

# కాకడ ఆరతి

(మేలుకోలుపు ఆరతి ప్రార్థన)

ఉదయం 5-15 గం.

శ్రీ సద్గురు సాయినాథ సగుణోపాసనము

ప్రాతకాల ఉపాసనాక్రమము

దూపదీప దర్శనానంతరము వెన్నను నివేదించవలయను

(ఐదు వత్తులతో ఆరతి ఈయవలయును)

## ప్రాతకాలస్తవనము 1 భూపాళి

జోదూనియా కరచరణ రేవిలా మాథా 1
పరిసావీ వినంతీ మార్ఝీ సద్గురునాథా ॥

అసోనసో భావ ఆలో తురిఖియా ఠాయా । 2
కృపాదృష్టీపాహే మజకడే సద్గురురాయా ॥

అఖండీత అసావే ఐసే వాటతేపాయీ । 3
సాందుని సంకోచ్ ఠావ్ థోడాసా దేఈ ॥

తుకా హ్మణే దేవా మార్ఝీ వేడీ వాకుడీ । 4
నామే భవపాశ్ హాతీ ఆపుల్యా తోడీ ॥

తాత్పర్యము -

1 ఓ సద్గురునాథా! చేతులు జోడించి నీ పాదపద్మముల యందు నా శిరస్సు వంచితిని. ఓ దేవదేవా! నీవు నా ప్రార్థనను వినుము.

2 నీయందు భక్తి భావముండియో లేకయో నీ దరిచేరితిని. ఓ సద్గురురాయా! నన్ను నీవు దయా దృష్టితో చూడము.

3 ఎల్లప్పుడు నీ పాదపద్మ సేవకుడనై ఉండవలెనని నా కోరిక. నీవు నాపై సంకోచమును విడిచి నీయందు నాకు కోద్దిగా స్థానము నీయుము.

4 తుకారామ్ ఏమని బోధించాదంటే మేము చేయు నీ నామస్మరణముతో తప్పు ఒప్పులెన్నియున్నను నీవు నన్ను కరుణించి సంసారబంధ విముక్తిని గావించుము.

## ప్రాతకాల స్తవనము 2 భూపాళి

ఉఠా పాండురంగా ఆతా ప్రభాత సమయో పాతలా । 1
వైష్ణవాంచ్యా మేళా గరుడ పారీ దాటలా ॥

గరుడపారా పాసుని మహాద్వార పర్యంత: । 2
సురవరాంచీ మాండీ ఉభీ జోడునియా హాత్ ॥

శుకసనకాదిక నారద తుంబర భక్తాంచ్యా కోటీ । 3
త్రిశూల డమరు ఘేఉని ఉభా గిరిజేచ్యా పతీ ॥

కలియుగేచా భక్త నామా ఉభా కీర్తనీ । 4
పాఠీమాగే ఉభీ డోళా లావునియా జనీ ॥

తాత్పర్యము-

1) ఓ పాండురంగా! ప్రాతకాలమగుచున్నది. వైష్ణవ సమూహము గరుడస్తంభము వద్ద నిలిచియున్నది.

2) గరుడ స్తంభమునించీ మహాద్వార పర్యంతము సురవలు నీ దర్శనమునకై అనేక శ్రేణులలో వేచియున్నారు.

3) శకసనకాదులు, నారద తుంబర భక్త శిఖామణులు మరియు త్రిశూలడమరకములను చేత పట్టుకొని గిరిజాపతియైన్నా శంకరూడునూ నీ దర్శనమునకై నిలచి ఉన్నారు.

4) కలియుగ భక్త శ్రేష్ఠుడైన నామదేవుడు నీ అభంగములను కీర్తించుచున్నాడు. నీ పాదదాసీయైన జనాబాయి కూడా నీ దివ్య మంగళరూపము చూచుటకై తదేక దృష్టితో నిలచి ఉన్నది.

## 3 భూపాలి (చాల్ ఘనశ్యామ సుందరా శ్రీధరా)

ఉఠా, ఉఠా, శ్రీ సాయినాథ గురూ చరణ కమల దావా ।
ఆధీ వ్యాధీ భవతాప వారునీ తారా జడజీవా ॥

గేలి తుహ్మాం సోడునియా భవతమరజని విలయా ।
పరిహీ అజ్ఞానాసీ తుమచీ భులవి యోగ మాయా ॥

శక్తిన అహ్మాం యదకించితహీ తిజలావసారాయా ।
తుహ్మీచ్ తిథే సారూని ధావా ముఖజన తారాయా ॥

ఓ సాయినాథ మహారాజ భవతీ మిరనాశక రవీ ।
అజ్ఞానీ అహ్మీ కితీ తవ వర్ణావీ థోరవీ ॥

తీ వర్ణితా బాగలే బహువదనీ శేష విధి కవీ ।
సుఖరూప హోఉనీ మహిమా తుమచా తుహ్మీచ వదవావా॥అధి॥ఉఠా॥1

భక్తమనీ సద్భావ ధరుని జే తుహ్మాం అనుసరలే ।
ధ్యాయాస్తవ తే దర్శన తుమచే ద్వారి ఉభే ఠేవలే ॥

ధ్యానస్థ తుహ్మాంస పాహూని మన అముచే ఝూలే ।
పరి తద్వచనామృత ప్రాశాయాతే ఆతుర ఝూలే ॥

ఉఘడుని నేత్ర కమలా దీనబంధు రమాకాంతా ।
పాహీ బా కృపాదృష్టి బాలకా జశీ మాతా ।
రంజవీ మధురవాణీ హరీతాప్ సాయినాథా ॥

అహ్మీచ్ అపులే కార్యాస్తవ తుజ్ కష్టవితో దేవా ।
సహన కరశీల తే ఐకూనీ ఘ్యావీ భేట్ కృష్ణ-దాంవా ॥ఉఠా॥ఉఠా॥
॥ఆధీ॥ఉఠా॥ 2

తాత్పర్యము -

1) లెమ్ము లెమ్ము ఓ సాయినాథా! నీ దివ్య చరణ కమలములను చూపుము. దారిద్ర్యరోగ సంసార తాపములనుండి తొలగించి మంద బుద్ధిలైన మమ్ములను తరింప చేయుము. సంసారమనే అంధకారము నిన్ను వదిలియున్నది. కాని నీ మాయా అంధులమైన అజ్ఞానులమైన మమ్ము మోహింపచేసినది. ఆ యోగమాయనుండి బయట పడుటకు మాకు ఇంచుకైనను శక్తి లేదు. నీవే ఆ మాయనుండి విముక్తిని గావించుటకై నీ తేజోమయమైన ముఖమును దర్శింప చేయుము.

ఓ సాయిమహారాజా! సూర్యుడే విధముగా చీకటినిపోగొట్టి ప్రకాశమును ప్రసాదించునో అదే విధముగ నీవుకూడ మా సంసారమనే చీకటిని తొలగించి భక్తి మార్గమును ప్రసాదింపుము. సహస్ర ముఖములు కలిగిన ఆధిశేషుడే నీ మహిమను వర్ణింపలేక అలసిపోగా అజ్ఞానులమగు మేము నీ మహిమను ఏ విధముగా వర్ణింపగలము? అందువలన నీవే మాపై దయ ఉంచి నీ మహిమలను నీవే ప్రకటింప చేయుము.

2 భక్తులు నిర్మలమైన మనస్సులతో నిన్ను పూజించుటకై నీ ద్వారమునందు నిలచి ఉన్నారు. ధ్యానస్థులైన మిమ్ములను చూచి మా మనస్సు లయించినది. నీ వచనామృతమును గ్రోలుటకై కుతూహలపడుచున్నాము ఓ దీనబాంధవా! లక్ష్మీపతీ! నీ నేత్ర కమలములను తెరచి తల్లి కుమారుని చూసినట్లు ప్రేమతో చూడుము. మధురవాక్కులతో నీ బిడ్డలతాపమును పోగొట్టుము. మా పనికై నిన్ను కష్టపెట్టుచున్నాము. సహించి మోర ఆలకించి మాకు దర్శనభాగ్యమును కలుగచేయుము.

## 4 భూపాళ

ఉఠా పాండురంగా! అతా దర్శన ద్యా సకళా ।
ఝాలా అరుణోదయ సరలీ నిద్రేచీ వేళా ॥ 1

సంత సాధుముని అవఘే ఝాలేతి గోళా ।
సోడాశేజే సుఖే అతా బఘ్గంద్యా ముఖకమలా ॥ 2
రంగమండపీ మహాద్వారీ ఝాలీ సే దాటీ ।
మన ఉతావీళ రూప పహావయా దృష్టి ॥ 3

రాహీ రఖుమాబా హీ తుహ్మాం యేఊద్యా దయా।
శేజే హాలవుని జాగే కరా దేవరాయా ॥ 4

గరుడ హానుమంత ఉభే పాహాతీ వాట్।
స్వర్గాచే సురవర ఘేఉని ఆలే బోభాట్ ॥ 5

ఝాలే ముఖద్వార్ లాభ్ ఝూలా రోకడా।
విష్ణుదాస్ నామా ఉభా ఘేఉని కాకడా ॥ 6

తాత్పర్యము -

1) నిద్రా సమయము అయిపోయి అరుణోదయమైనది.

2) సాధుసంతజనసమూహము వచ్చి వేచియున్నది. మీ యొక్క దర్శనము అందరికి యివ్వగలరు. శయన సుఖమును వదలి మీ దివ్యమంగళ రూపమును చూపుము.

3) రంగమండప మహోద్వార ప్రాంగణములో మీ దర్శనార్థ మై మా మనస్సులు ఉప్పొంగుచున్నవి.

4) ఓ తల్లి రుక్మిణిదేవి! నీవైనా మాపై దయఉంచి శ్రీరంగనికి మెలకువ గావించుము.

5) గరుడహనుమంతులు మీ దర్శనమునకై ఎదురుచూస్తూ నిలచి ఉన్నారు. దేవతలు స్వర్గమునుండి మీ నామగర్జన చేస్తూ వచ్చియున్నారు.

6) విష్ణుదాసుడు కాకడా ఆరతి తీసికొని నిలచియున్నాడు. మీయొక్క తలుపులు తెరచుట వలన మాకు హర్షము కలుగును. అందునిమిత్తమై పాండురంగ ప్రభో! లెమ్ము. దర్శనమిమ్ము.

## 5 అభంగము

ఘేఉని పంచారతీ। కరు బాస్ని ఆరతీ కరు సాయాని ఆరతీ ॥ 1
ఉఠా! ఉఠా హో బాంధవ ఓవాళు హర మాధవ।
సాంబరమాధవ। ఓవాళు ॥ 2
కరునియా స్థిరమన। పాహూ గంభీర హే ధ్యాన।

సాయిచే హే । పా ..... ॥ 3

కృష్ణనాథా దత్తసాయి । జడోచిత్త తుఝే పాహీ ।

చిత్త తుఝే .... జడో ॥ 4

తాత్పర్యము -

1) బాబా, సాయిబాబా! పంచారతితో నీ హారతి చేసేదము.

2) రండి, లేండి బంధువులారా! ఆ రమామాధవునికి హారతి చేయుదుము. ఆ సాయి రమామాధవునుకి హారతి చేయుదుము.

3) మా మనస్సులు నీపై స్థిరముగా నుంచి గంభీరముతో (ఏకాగ్ర చిత్తముతో) నీ ద్యానము చేసేదము.

4) ఓ కృష్ణనాథ దత్తసాయి । మా చిత్తమును ఎల్లప్పుడు నీ చరణావింద ము లపైనే ఉండునట్లు చేయుము.

## 6 కాకడా ఆరతీ

కాకడ ఆరతీ కరితో సాయినాథ దేవా!

చిన్మయరుప దాఖవీ ఘేఉని బాలకు లఘుసేవా ॥ కాకడ ॥

కామ, క్రోధ, మధ, మత్సర అరుని కాకడ కేలా ।

వైరాగ్యాచీ తూప్ ఘాలుని మీ తో భిజవిలా ।

సాయినాథ గురుభక్తి జ్వలనేతో మీ పేటవిలా ।

తద్వృత్తీ జాళుని గురూనే ప్రకాశ్ పాడిలా ।

ద్వైత-తమా నాసుని మిళవీ తత్సరూపీ జీవా ॥చి॥ 1

భూ-ఖేచర వ్యాపుని అవఘే హృత్కమళి రాహసి ।

తోచి దత్తదేవ తూ శిరిడీ రాహూనీ పావసీ ।

రాహుని యేథే అన్యత్రహీ తూ భక్తాస్తవ దావిసి ।

నిరసునియా సంకటా దాసా అనుభవ దావిసీ ।

నకలే త్వల్లీలాహీ కోన్యా దేవా వా మానవా ॥చి॥ 2

త్వద్యశదుందుభీనే సారే అంబర్ హే కోందలే ।
సగుణమూర్తి పాహణ్యా ఆతురజన శిరిడీ ఆలే ।
ప్రాశుని తద్వచనామృత అముచే దేహాభాన హారపలే ।
సోడూనియా దురభిమాన మానసత్వచ్చరణీ వాహిలే ।
కృపా కరూనియా సాయిమావులే దాస్ పదరి ఘ్యావా ॥చి॥ 3

తాత్పర్యము -

1) ఓ సాయినాథా! కాకడా ఆరతి చేసేదను. ఈ బాలకుని చిన్న సేవ గైకోని నీ దివ్యతేజోమయ రూపమును చూపుము. కామ క్రోధమదమాత్సర్యములను ఏకీభవింపచేసి వత్తిని చేసితిని. వైరాగ్యమనే నేతితో ఆ వత్తిని తడపితిని. సాయినాథుని పైనున్న గురుభక్తి అను జ్వాలను వెలిగించితిని. ఆ వత్తి వెలుగులో గురువు ప్రకాశించినాడు.

2) భూమ్యాకాశములలో వ్యాపించిన నీవు యోగుల హృదయకమలములలో నివసించినావు. దత్తాత్రేయుడువైనా నివే శిరిడీ గ్రామములో నివసించి ప్రకాశించుచున్నావు. ఇక్కడ ఉండి నీవు ఇతర భక్తులను కూడా కనిపెట్టుచున్నావు. నీ లీలలు నరులకే కాక దేవతలకు గూడా తెలియవు.

3) నీ తేజస్సు యశస్సు మరియు కీర్తియనే దుంధుభి ఆకాశమండలములో మ్రోగుచున్నది. నీ దర్శనమునకై భక్తులు చాలా దూరమునుండి కుతుహలపడచు వచ్చినారు. నీ వచనామృతమును గ్రోలి దేహభ్రాంతిని కోల్పోయినారు. దురభి మానమును వదలి మనస్సును నీ చరణ కమలములందు సమర్పించినారు. ఓ సాయినాథా! దాసులైన మమ్ములను అనుగ్రహించి ఆశ్రయమిమ్ము.

## 7 కాకడారతీ

భక్తిచియా పోటీ బోధ్ కాకడా జ్యోతీ ।
పంచప్రాణ జీవేభావే ఓవాళు ఆరతీ ॥ 1

ఓవాళూ ఆరతీ మాఝ్యా పంఢరినాథా ।
మాఝ్యా సాయినాథా దోన్హీ కర జోడుని చరణీ ఠేవిలా మాథా ॥

కాయ మహిమా వర్ణు ఆతా సాంగణే కితీ ।
కోటీ బ్రహ్మహత్యా ముఖ పాహతా జాతి ॥ 2

రాహి రఖుమాబా హీ ఉభ్యా దోఘీ దోబాఈ ।
మయుర పింఛ చామ్రే ఢాళితి ఠాయీచే ఠాయీ ॥ 3

తుకా హ్మణే దీప ఘే ఉని ఉన్మనీత శోభా ।
వీఠేవరి ఉభా దిసే లావణ్య గాభా ॥ఓవాళు॥ 4

తాత్పర్యము -

1) ఉదరమందు వెలసిన భక్తియోకా కాకడ జ్యోతీ మా జీవభావమైన పంచ ప్రాణముల ఆరతి చేసెదము.

మా పండరినాథ స్వరూపుడగు సాయినాథ ప్రభువుకు హారతి చేసెదము. వారి చరణ కమలములందు తల ఉంచి చేతులు జోడించి ప్రార్థింతుము.

2) అహా! ఏమని నీ మహిమను స్తుతింపగలము? నీ ముఖబింబము చూడగానే కోటి బ్రహ్మహత్యా పాతకములు నిర్మూలము అగును.

3) నీ కిరువైపుల రాయి, రఖుమాబాయి ఇద్దరు నిలచోని మయూరపింఛ చామరములతో వేచీ ఉన్నారు.

4) తుకారాముడు దీపమును గ్రహించి స్తుతీంచుచుండగా ఆ పరమాత్ముడు ఇటుకపైనా కనులకింపుగ శోభించుచున్నాడు.

## 8 పదము ( ఉఠా , ఉఠా )

ఉఠా! ఉఠా!! సాధు సంత సాధా అపులా లె హిత।
జాయిల్ జాయిల్ హా నరదేహ మగ కైసా భగవంత ॥ 1

ఉఠోనియా పహాటే బాబా ఉభా అసే వీటే ।
చరణా తయాంచే గోమటే అమృత దృష్టి అవలోకా ॥ 2

ఉఠా ఉఠా హో వేగేసీ చలా జా ఉరా ఉళాసి।
జళతీల పాతకాంచ్యా రాశీ కాకడ అరతీ దేఖిలియా ॥ 3

జాగే కరా రుక్మిణీవర, దేవ ఆహే నిజసురాంత ।
వేగే లింబలోణ కరా దృష్టి హోఈల్ తయాసీ॥ 4

దారీ వాజంత్రీ వాజతీ ఢోల్ దమానే గర్జతీ।

హోత ఆసే కాకడ ఆరతీ మాఝ్యా సద్గురురాయాంచీ ॥ 5

సింహనాద శంఖభేరి ఆనంద హోతో మహాద్వారీ ।
కేశవరాజ విఠేవరీ నామాచరణ వందితో ॥ 6

తాత్పర్యము -

1) లేవండి లేవండి ఓ సాధుసజ్జనులారా! మీ హితమును సమకూర్చుకోండి. ఈ శరీరము నశించితే భగవంతునీ ఎట్లు తలచగలము.

2) ఉదయమునే లేచి ఇటుకపైన నిలచిఉన్న ఆ దేవదేవుని పాదపద్మములను దర్శించి తరించండి.

3) లేవండి లేవండి వేగముగా ఆలయమునకు వెళదాము. కాకడ ఆరతీ గైకోనిన యడల మన పాపములన్నియు నశించిపోవును.

4) రుక్మిణీ వల్లభుని మేలుకొలపండి స్వానందములో నున్న దేవునికి వేగముగా వెన్నను నివేదనము చేయండి. ఆలసించినచో ఆ వెన్నకు దృష్టి దోషము తగలగలదు.

5) మహాద్వారమున వాద్యములు వాయింవబడుచున్నవి. మా సద్గురురాయనికి కాకడ ఆరతీ అగుచున్నది.

6) శంఖముతో సింహనాదములు చేయబడచున్నవి. నామదేవుడా స్వామి చరణములకు నమస్కరించునాడు .

గమనిక: కర్పూరము వెలిగించి ఈ క్రింది భజనను పాడుచు ప్రదక్షిణములు చేయవలెను.

## భజన

సాయినాథ గురూ మాఝే ఆఈ ।
మజలా ఠావ ద్యావా పాయీ ॥

దత్తరాజ గురూ మాఝా ఆతా ।
మజలా రావ ద్యావా పాయీ ॥
శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ కీ జై ॥

తాత్పర్యము -
మా తల్లి తండ్రి ఆ సాయినాథ దేవుడే ।
మా తల్లి తండ్రి ఆ దత్తాత్రేయ దేవుడే ।
కావున ఓ దేవదేవ ।
నీ పాదపద్మములయందు మాకు స్థానము నీయుము.
శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కి జయము కలుగుగాకా.

## 9 శ్రీ సాయినాథ ప్రభాతాష్టకము (వృత్తి)

ప్రభాతసమయీ నభా శుభ రవిప్రభా ఫాకలీ ।
స్మరే గురూ సదా అశా సమయీ త్యా ఛళే నాకళీ॥
మ్హణోనీ కర జోడునీ కరు అతా గురుప్రార్థనా ।
సమర్థగురు సాయినాథ్ పుర్వీ మనోవాసనా ॥ 1

తమా నిరసీ భాను హా గురుహీ నాసి అజ్ఞానతా।
పరంతు గురూచీ కరి నరవిహీ కరి సామ్యతా।
పున్హా తిమిర జన్మ ఘే గురుకృపేనే అజ్ఞానతా।
సమర్థగురు సాయినాథ్ పురవి మనోవాసనా ॥ 2

రవి ప్రగట హో ఉని త్వరిత ఘాలవీ ఆలసా।
తసా గురుహి సోడవీ సకల దుష్కృతి లాలసా ।
హారోని అభిమానహీ జడవి తత్పదీ భావనా ।
సమర్థ గురూ సాయినాథ్ పుర్వి మనోవాసనా ॥ 3

గురూసి ఉపమా దిసే విధీ హరిహరాచీ ఉణీ ।
కుఠోనీ మగ్ యే ఇతీ కవనీ యా ఉగీ పాహునీ ।
తుఝీచ ఉపమా తులా భరవీ శోభతే సజ్జనా।
సమర్థగురు సాయినాథ పుర్వి మనోవాసనా॥ 4

సమాధీ ఉతరోనియా గురు చలా మశిధీకడే ।
త్వదీయ వచనోక్తి తీ మధుర వారిలీ సాకడే ।
అజాతరిపు సద్గురో అఖిల పాతకా భంజనా ।
సమర్థగురు సాయినాథ పుర్వి మనోవాసనా॥ 5

అహా సుసమయాసియా గురు ఉఠోనియా బైసలే ।
విలోకుని పదాశ్రిత తదియ ఆపదే నాసలే ।
అసా సుహితకారీ యా జగతి కోణిహీ అన్యనా।
సమర్థగురు సాయినాథ పుర్వి మనోవాసనా॥ 6

అసే బహుతశ్యా హాజా పరినజ్యా గురుచీ కృపా ।
నతత్స్వహిత త్యాకడే కరిత అసే రికామ్యా బసా।
జరీ గురూపదా దరీ సుదృఢ భక్తినే తో మనా ।
సమర్థగురు సాయినాథ పుర్వి మనోవాసనా॥ 7

గురోవినతి మీ కరి హృదయ మందిరి యా బసా ।
సమస్త జగహే గురూ స్వరూపాచీ ఠసో మానసా ।
కరో సతత్ సత్కృతీ మతి హీ దే జగత్ పావనా ।
సమర్థగురు సాయినాథ పుర్వి మనోవాసనా॥ 8

తాత్పర్యము -

1) ఆకాశమునందు సూర్యుడు ఉదయించి ప్రకాశించుచున్నాడు. ఈ సమయమునా కలిపురుషుడు మానవుని బందింప చాలదు.అందుచేత కరములను జోడించి గురువును ప్రార్థింతుము. సమర్థుడైనా సాయినాథ భగవానుడు మనోకాంక్షలను నేరవేర్చును.

2) సూర్యుడు అంధకారమును నశింపచేయునట్లు సాయినాథ గురువు అజ్ఞానమును నశింపచేయును. కాని సూర్యుడు ఎప్పుడు సాయినాథ గురువుతో సమానము కాజాలదు. అంధకారము తిరగీ యేర్పడును. కాని గురు కృపావలన కలగిన జ్ఞానమెన్నటికిని నశించదు. ఆ సాయినాథుడే మనస్సులోని కోర్కెలను పూరింపచేయును.

3) సూర్యుడుదయించగానే అంధకారముతో సహా మనోజాడ్యము నశించును. అట్లే గురుకృపవలన మన దుష్కర్మలు కూడా పోవును. అభిమానమును విడిచి భగవంతుని పాదపద్మములపై మన మనస్సును ఏకీభవింప చేయుదుము. ఆ సమర్థుడైన సాయినాథుడే మన కోర్కెలను తీర్చును.

4) సమర్థ సాయిబాబా గురూవుకు బ్రహ్మ విష్ణు మహేశులా ఉపమానము ఇచ్చుటకై వీలు లేదు. అతడే పృథ్విలోని వారిని తరింపచేయుటకు ఉద్భవించిన మహాపురుషుడు సాటిలేని ఉపమానము కలవాడు. ఆ సద్గురువే మనోభీష్టములను నెరవేర్చును.

5) మీరు సమాధీనీ విరమించి మమ్ము బ్రోవుటకై మందిరమునకు రండు మీ వచనములు మధురము! అజాత శత్రువగు సద్గురువు ఆపదలు తొలగించి మా సమస్త పాపములను తొలగించుము.

6) ఆహా! ఇదీ యేంతా మంచీ సమయము. గురువు లేచి ఆశ్రిత జనులు కోరికలు తీర్చుచున్నాడు. ఇంత మంచి ఉపకారి ఈ జగములో లభించుట అశక్యము.

7) ఎంత తెలివిగలవడైనను గురుకృప కలుగనిచో తన హితవు తెలియక జీవితమును వ్యర్థపు మాటలతో పాడుచేసుకొనును. ఒక వేళా గురుపాదములపై దృఢ విశ్వాసము కలిగినచో గురువు సమర్థుడు కావున కోరికలను సిద్ధింపచేయును.

8) గురూదేవా నేనూ విజ్ఞాపన చేసేదను. నా హృదయ మందిరములో నివసించుచు ఈ జగమంతయు గురు స్వరుపముగా తోచునట్లు చేయుము. ఎల్లప్పుడు జగత్తును పవిత్ర పరచు సత్కార్యములు చేయు ఉన్నతిని నాకు ప్రసాదింపుము. సమర్థుడగు గురువు నా మనోరథముల సిద్ధింప చేయును.

## 9 స్రగ్ధరా

ప్రేమే యా అష్టకాని పఢుని గురువరా ప్రార్థితి జే ప్రభాతీ ।
త్యాచే చిత్తాశీ దేతో అఖిల హరునియా భ్రాంతి మీ నిత్యశాంతి ॥

ఐసే హే సాయినాథ కథుని సుచివలే జేవి యా బాలకాశీ ।
తే వీత్యాకృష్ణపాయి నముని సవినయే అర్పితో అష్టకాసి ॥ 9

తాత్పర్యము -

9 తెల్లవారు జామున ఈ గురు అష్టకమును ఎవరైతే పఠించేదరో వారి మనస్సులోని భ్రమలన్నియు తొలగి అఖండమైనా అపారమైన శాంతి లభించును. ఈ తత్వమును సాయినాథుడు ఈ బాలకుని కే విదముగా సుచింపచేసెనో అదే విధముగా ఈ అష్టకమును కృష్ణునికి నమస్కరించి సవినయముగా వాని నేను కర్పించేదను.

శ్రీ సచ్చిదానంద సద్గురు మహారాజ కి జై ॥

## 10 పదము

సాయి రహమ్ నజర్ కరనా, బచ్చోంకా పాలన కరనా ॥ధృ॥
జానా తుమనే జగత్ పసారా, సబహీ ఝుట్ జమానా ॥సా॥
మై అంధా హూ బందా అపకా, ముఝుకో ప్రభు దిఖలానా॥సా॥
దాసగణు కహే అబ్ క్యా బోలు, థక గయీ మేరీ రసనా॥సా॥

తాత్పర్యము -

ఓ సాయినాథా! నీ అనుగ్రహ పూర్వకమైన దృష్టిని నా పై ఉంచుము. ఈ బాలకులను పాలించుము. ఈ జగత్ అంతయు అసత్యమని నీకు తెలియును. నేను అంధుడను, నీ దాసుడను. నాకొకసారి కనపించుము. నేనేమని చెప్పగలను? చెప్పి చెప్పి నా నాలుక అలసి పోయినదని దాసగను అనెను.

## 11 పదము

రహమ నజర్ కరో, అబ్ మోరే సాయీ
తుమ్ బిన్ నహీ ముఝే మాబాప్ యాఈ ॥ధృ॥
మై అంధా హూ, బందా తుమ్హారా,
మై నా జానూ అల్లాఇలాహీ ॥రహమ్॥

కాలి జమానా మైనే గమాయా
సాధీ ఆఖిర్ కా కియానా కోయీ ॥రహమ్॥
అపనే మస్జిదీకా ఝాడు గను హై
మాలీక్ హమారే తుమ బాబా సాయి ॥రహమ్॥

తాత్పర్యము –

సాయి భగవానుడ! నా పై అనుగ్రహించుము. నీవు తప్ప నాకు తల్లితండ్రి అన్న దమ్ములు ఎవరును లేరు నేను అంధుడను. నీ బంటును. నాకు దేవుడు నరుడు తెలియదు. నా వయస్సంతయు వ్యర్థము చేసికోంటిని చివరి సమయములో నా వెంట యేవరును రాలేదు. గణు నీ మసీదు శుభ్రపరచు చీపురు వంటివాడు. నీవు నా యజమాని. కావునా నా పై కరుణించుము.

## 12 పదము

తుజ్ కాయ దేఉ సావళ్యా మీ బాయా తరీ
మీ దుబళి భటకీ నామ్యాచీ జాణ శ్రీహరి ॥మీ॥
ఉచ్ఛిష్టతులా దేణే హీ గోష్ట నా బరీ
తు జగన్నాథ, తుజ్ దేవూ కశీ రే భాకరీ ॥తూ॥
నకో అంత మజియా పాహూ సఖ్యా భగవంతా, శ్రీకాంతా
మధ్యాహ్నా రాత్రి ఉలటోని గేలి హీ ఆతా ఆణ చిత్త
జహోహీల తుఝా రే కాకడ కిరా ఉలా తరియో ॥తుజ॥
ఆణలీల భక్త నైవేద్య హీ నానాపరీ ॥ఆణ॥తుజ॥

తాత్పర్యము –

ఓ శామసుందరా! నీకు అరగించుటకై నేను ఏమి ఇస్తును? నేను నీ భక్తుని నీ దాసిని. ఓ శ్రీహరి! నేను దీనురాలిని. నీవు జగన్నాథుడవు! నేను ఈ ఎంగిలి రోట్టెముక్కను ఎలా ఇత్తును? శ్రీకాంతా! మిత్రమా! ఓ భగవంతా నా సత్యమును పిరీక్షింపకుము. ఇప్పుడు మధ్యరాత్రీ సమయము దాటినది. వేకువజామున జరుగు నీ కాకడ హారతీకి వత్తులు అమర్చబడి ఉన్నవి. ఇకనైనా నీ చిత్తమును నా పై

మరలించుము. దేవాలయములో నీ కాకడ ఆరతీ జరిగినవెంటనే భక్తులు నానా విధములైనా నివేదనలు తెచ్చెదరు.

## 13 పదము

శ్రీ సద్గురు బాబాసాయి తుజ వాచుని ఆశ్రయ నాహీ, భూతలీ ॥ధ॥
మీ పాపీ పతిత ధీమందా । తారణే మలా గురూనాథా, జుడకరి ।
తూ శాంతీ క్షమేచా మేరు । తు భవార్ణవీ చేతారు, గురువరా ॥
గురువరా మజసీ పామరా, అతా ఉద్ధరా, త్వరిత లవలాహీ,
త్వరిత లవలాహీ, మీ బుడతో భయ భయ దోహిమ, ఉద్ధరా॥ శ్రీసద్గురు
॥

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ మహారాజ్ కీ జై

(పుష్పములు చల్లవలయును)

తాత్పర్యము -

నేను మంద బుద్ధి గలవాడను, పాపీని, పతితుడను. ఓ సాయి! నీవు త్వరగ వచ్చి కాపాడుము. నీవు శాంతియుతుడవు. క్షమించువాడవు. సంసారసాగరమునుండి తరింప చేయువాడవు. ఓ గురుదేవా! పామరజనులను త్వరగా ఉద్ధరింపుము. మేమీ సంసారసాగరములో మునుగుచున్నాము. మమ్ము ద్ధరింపు.

కాకడ ఆరతీ కార్యక్రమము సమాప్తము

# మంగళస్నానము (అభిశేకమ)

సమయము 6-00 గం. ఉదయము

**శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కి జై ॥**

అచమ్య ప్రాణాచమ్య శుభతిథౌ శ్రీసద్గురు
సాయినాథ మూర్తి మంగళ స్నానాభిషేక పూజాంచ్యా కరిషే ।

ఓం గణానాంత్వ గణపతి గుం హవామ హే
కవిమ్ కవినాముప వశ్రవస్తవము ॥

జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత
ఆనః శృణువన్నూతిభిః సిద్ధిసాధనము

శ్రీ సద్గురు సాయినాథ దేవతాభ్యో నమః ధ్యాయామి ధ్యానం సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథ దేవతాభ్యో నమః ఆవాహయామి ఆసనము సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథ దేవతాభ్యో నమః పాదయోఃపాద్యం సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథ దేవతాభ్యో నమః హస్తయో-ఆర్ఘ్యం సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథ దేవతాభ్యో నమః ముఖే ఆచమనీయం సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథ దేవతాభ్యో నమః పయాది పంచామృత స్నానం సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథ దేవతాభ్యో నమః శుద్ధోదక స్నానం సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథ దేవతాభ్యో నమః అభిషేక స్నానం సమర్పయామి

# శ్రీ గణపత్యథర్వ శీర్షము

ఓం భద్రం కర్ణేభిః । శృణుయామ దేవా భద్రంపశ్యేమాక్షభిర్య జత్రా।
స్థిరైరంగైస్తుష్టువాం సస్తనుభి ర్వ్యశేమ దేవహితం యదాయుః ।

ఓం స్వస్తిన ఇంద్రో వృద్ధశ్రవాః । స్వస్తినః పూషా విశ్వవేదాః ।
స్వస్తినస్తార్క్ష్యో హరిష్టనేమి ॥ స్వస్తినో బృహస్పతిర్దధాతు ॥
ఓం శాంతిః శాంతిః శాంతిః॥

ఓం నమస్తే గణపతయే। త్వమేవ ప్రత్యక్షం తత్వమసి । త్వమేవ కేవలం
కర్తాసి । త్వమేవ కేవలం ధర్తాసి । త్వమేవ కేవలం హర్తాసి । త్వమేవ సర్వం
ఖల్విదం బ్రహ్మాసి । త్వం సాక్షాదాత్మాసి నిత్యమ్ ॥ 1

ఋతం వచ్మి । సత్యం వచ్మి 2

అవత్వమామ్ । అవవక్తారమ్ । అవదాతారామ్ । అవానూచ నమశిష్యమ్
। అవపశ్చాతాత్ । అవపురస్తాత్ । అవోత్తరాతాత్ । అవదక్షిణాత్తాత్ ।
అవచోర్ధ్వత్తాం అవాధరా త్తత్ । సర్వతోమాం । పాహి పాహి సమంతాత్ ॥
3

త్వంవాఙ్మయస్త్వంచిన్మయః త్వమానందమయస్త్వంబ్రహ్మమయః త్వం
సచ్చిదానందాద్వితీయోసి। త్వంప్రత్యక్షం బ్రహ్మాసి। త్వంజ్ఞానమయో
విజ్ఞానమయోసి- 4

సర్వంజగదిదం త్వత్తోజాయతే । సర్వంజగదిదం త్వంత్తస్తిష్ఠతి ।
సర్వంజగదిదం త్వయిలయ మేష్యతి । సర్వంజగదిదంత్వయి ప్రత్యేతి ।
త్వభూమిరాపోనలోనిలో: నభః త్వంచత్వారి: వాక్పదాని ॥ 5

త్వంగుణత్రయాతీత: । త్వందేహత్రయాతీత: త్వంకాలత్రయాతీత:
త్వంమూలాధారస్థితోసి నిత్యమ్ । త్వంశక్తిత్రయాత్మకః । త్వాంయోగినో ధ్యాయన్తి
నిత్యమ్ । త్వం బ్రహ్మాత్వం విష్ణుస్త్వం రుద్రస్త్వ మింద్రస్త్వ మగ్నిస్త్వం వాయుస్త్వం
సూర్యస్త్వం చంద్రమస్త్వం బ్రహ్మభూర్భువ: స్వరోమ్ ॥ 6

గణాధిం పూర్వ ముచ్చార్యవరాధిం తదనంతరమ్ । అనుస్వార- పరతర అర్ధేందులసితమ్। తారేణ ఋద్ధము । ఏతత్తవ మనుస్వరూపమ్। గకార: పూర్వరూపమ్। అకారోమధ్యమరూపమ్। అనుక్స్వారశ్చాంత్య రూపమ్। బిందురుత్తరరూపమ్। నాదసంధానమ్। సంహితాసంధి। సైసాగణేశవిద్యా గణకఋషి। నిచృద్గాయత్రి ఛంద। గణపతిర్దే వతా। ఓం గం గణపతయే నమః।7

ఏక దంతాయ విద్మహే వక్రతుండాయ ధీమహి। తనోదంతీ: ప్రచోదయాత్।8

ఏకదంతం చతుర్హస్తం పాశమంకుశధారణమ్। రదంచవరదం హస్తైర్బిభ్రాణం మూషకధ్వజమ్। రక్తలంబోదరం। శూర్పకర్ణకం ర్త వాససమ్। రక్తసంధాను లిప్తాంగం రక్తపుష్పై-సుపూజితమ్! భక్తాను కంపినం దేవం జగత్కారణ మచ్యుతమ్। ఆవిర్భూతం చసృష్ట్యాదౌ ప్రకృతే:పురుషాత్పరమ్। ఏవం ధ్యాయంతి యోనిత్యం సయోగీ యోగినాం వర:॥

9

నమో వ్రాతపతయే నమో గణపతయే నమః ప్రమథపతయే నమస్తే అస్తులంబో దరాయైకదంతాయ విఘ్ననాశినే శివసుతావరద మూర్తయేనమః10

ఏతదధర్వశీర్షం యో ధీతే। స బ్రహ్మభూయాయ కల్పతేశ సనర్వవిఘ్నైర్న బాధ్యతే సనర్వత:సుఖమేధాతే। స పంచమహా పాపాత్ప్రముచ్యతే। సాయమధీయానో దివసకృతం పాపం నాశయతి। ప్రాతరధీయానో రాత్రికృతం పాపం నాశయతి। సాయంప్రాత:ప్రయంజానో అపాపోభవతి। సర్వత్రాధీయానో పవిఘ్నో భవతి। ధర్మార్థకామ మోక్షం చ విందతి। ఇదమథర్వశీర్ష మశిష్యాయ నదేయమ్। యోయది మోహాద్దస్యతిస పాపీయాన్ భవతి। సహస్రావర్తనాత్ యంయం కామమధీతే తంతమనేన సాధయేత్। అనేక గణపతి మభిషంచతి। సవగ్మీభవతి। చతుర్థ్యా మనశ్నన్ జపతిస విద్యావాన్। భవతి। ఇత్యధర్వణ। వాక్యమ్। బ్రహ్మాద్యావరణం విద్యాత్। నబిభేతి కదాచనేతి। యోదుర్వాంకురైర్యజతి। సవైశ్రవణోపమోభవతి। యోలాజైర్యజతిస యశోవన్ భవతి। సమేధావాన్ భవతి।యోమోదక సహస్రేణ యజతి సవంఛితఫల మవప్నోతి। య:సాజ్యసమిద్భిర్యజతిససర్వంలభతే। అష్టౌ బ్రాహ్మణాన్ సమ్యగ్రాహయిత్వా

సూర్యవర్చస్వీ భవతి। సూర్యగ్రహేమహానద్యాం ప్రతిమాసన్నిధౌ వాజాప్త్వ సిద్ధమంత్రో భవతి మహావిఘ్నాత్ప్ర ముచ్యతే। మహాదోషాత్ ప్రముచ్యతే। మహాపాపాత్ప్రముచ్యతే। ససర్వవిద్భవతి ససర్వవిద్భవతి। యేంఎవవేద। ఇత్యుపనిషత్। ఓం భాదం కర్ణేభిః। స్వస్తినం। సహనావవతు। సహనౌభునక్తు। సహవీర్యం కరవవహై। తేజస్వినావధీతమసువితు। మావిద్విషావహై।

**ఓం శంతి: శాంతి: శాంతి:॥**

**తాత్పర్యము -**

1. గణపతి దేవాధి గణములకు స్వామియగు ఓ దేవా! నీకు నమస్కారము. 'తత్' శబ్దవాద్యమగు బ్రహ్మ స్వరుపుదవు. నీవు కేవలముగా జగద్రక్షకుడవూ. అట్లే జగత్సంహార కర్తవు. నీవే 'ఇదం' శబ్దముచే అంతట ప్రతితమగు బ్రహ్మస్వరుపుదవూ. అన్ని వస్తువుల యందు చిద్రూపముతో భాసించు చిత్స్వరూపుదవు నీవే.

2) ఈ విషయము నేను మనఃపూర్వకముగ, సత్యముగా పలికెదను.

3) నీవు నన్ను రక్షింపుము. నీ గుణములను పలకువారీని రక్షింపుము. నీ గుణములను వినువారీనీ కాపాడము. సన్మార్గమునిచ్చు ఉపాసనను దృఢపరుచు గురువును కాపాడుము. నీ సన్నిధిలో నుండి ఉపాసనచేయు శిష్యుని రక్షింపుము. పశ్చిమదిశనుండి కాపాడుము. పూర్వదిశనుండి నన్ను రక్షింపుము. ఉత్తర దిశనుండి, దక్షిణ దిశనుండి నన్ను కాపాడుము. ఊర్ధ్వ దిశనుండి, అథోదిశనుండియే కాదు అన్ని విధముల నన్నురక్షింపుము.

4) నీవు వేదాది స్వరూపుదవు. అందరిలో వెలుగుచుండు చైతన్య స్వరూపుడవును నీవే. నీవు వాఙ్మయాది ఆనందమయ బ్రహ్మరూపుదవు. సత్‌చిత్ ఆనందరూపమగు అద్వితీయుడవు నీవు. అగోచరుడగు సగుణ బ్రహ్మరూపుదవు. నీవు జ్ఞాన విజ్ఞానమగు రెండు స్వరూపములు నీవే.

5) ఈ సమస్త జగము నీ నుండియే పుట్టుచున్నది. నీ ఆశ్రయముననే స్థిరముగా నున్నది. చివరకు నీయందే లీనమగు చున్నది. నీ నుండియే మరల సృజింపబడుచున్నది. పృథ్వి, ఉదకము, అగ్ని,వాయువు మరియు ఆకాశము ఈ పంచతత్త్వములు నీ స్వరూపములే. నీవే పరా, పశ్యంతి,

మధ్యమా, వైఖరి అను చతుర్విధములైన వాక్కుల సారస్వరూపుడవు.

6) నీవు సత్త్వరజస్తమో గుణముల నతిక్రమించినవాడవు. సూక్ష్మకారణ దేహములకంటె నీవతీతుడవు. భూత వర్తమాన భవిష్యదను మూడు కాలముల కతీతుడవు. సృష్టికిమూలాధారముగానున్నావు. ఉత్పత్తిపాలన సంరమను త్రిశక్తులు నీ స్వరూపములే. యోగి జనులెల్లప్పుడు నిన్నే ధ్యానించెదరు. నీవే బ్రహ్మవు, విష్ణువు, రుద్రుడవు, ఇంద్రుడవు, అగ్ని, వాయుదేవుడు, సూర్యుడవు, చంద్రుడవు. భూలోక భువర్లోక సువర్లోకరూపుడవు. నీదే ఓంకారరూపము. (నమస్తే గణపతయే అను దానినుండి త్వం బ్రహ్మా...) వరకు భగవంతుడైన గణేశుని కర్తృత్వ నియంతృత్వ శక్తి సామర్థ్యములు తెలిపి సర్వజగత్తుకు మూలకారణమగు ఓంకార రూపుడైన గణేశుడు బ్రహ్మస్వరూపుడని వరించబడినది. ఇప్పుడు గణేశుని ఏకాక్షరము(గం) అను మూలమంత్రము యొక్క స్వరూపము విశదీకరించబడినది.

7) గణ శబ్దములో గల 'గ్' అను వ్యంజనము (హల్లు) ను ప్రథమమున ఉచ్చరించి వరణము అనగా అక్షర సమూహము యొక్క (వర్ణసమూహము యొక్క) మొదట 'అ' అను స్వరమును పిమ్మట ఉచ్చరించవలయును. గః అః గ. దీనిపై అనుస్వారము నుంచగా 'అర్ధేందుల సితమ్' అనగా అర్ధచంద్రాకృతివలె శోభించును. (గం) తారముచే, అనగా ఓంకారముచే, బద్ధమై అనగా కూడి ఉండవలెను (ంగం) ఇదే నీ సర్వశ్రేష్ఠమగు ఏకాక్షర మంత్రస్వరుపము. దీని నీ విధముగా స్పష్టీకరించేదరు. మొదట 'గ్ కారము మధ్యన' 'అ' కారము చివర అనుస్వారము. అర్ధచంద్రాకారమగు బిందు ఉత్తరరుపము. ఈఉకారాధి వర్ణ చతుష్టయము. యొక్క

నామమ్నాయముచే (కలుపుటచే) ఉతఫన్నమగు నాదము ఒకచోట కలిసి ఉచ్చరించుట సంధానము 'సంహితాసంధి' అగును. ఇదియే 'గణేశ విద్యా' (ప్రవేశ జ్ఞానమును కలగచేయుచున్నది). ఈ మంత్ర విద్యయొక్కకర్త 'గనకుడ' ను ఋషి. నిచృద్ గాయత్రీ అను ఛందస్సు దేవతా గణపతి' అని తెలుసుకొనవలయును. 'ఓం గం గణపతేయ నమః' ఈ మంత్రస్వరూపుడగు గణపతికి నమస్కారము. 'ఏకదంతాయ విద్మహే' ఈ గణేశ మంత్రస్వరూపుడగు ఏకదంతుడు

మాకు తెలుసును.

8) ఆ వక్రవంతుడిని ధ్యానించెదము. అందుచేతనే ఆ ఏకదంతుడు మాకు సుబుద్ధి కలుగచేయుగాక! (ఇంతవరకు మొదట నామమంత్రమును మధ్యన ఏకాక్షర మంత్రమును చివర గాయత్రి మంత్రమును త్రివిధ మంత్ర స్వరూపములను చెప్పి భక్తుడు సగుణ రూపముతో ఉపాసించుటకై ధ్యేయమగు సగుణ రూపమును చెప్పును)

9) గణపతి ఏకదంతుడు అనగా ఒకే పన్ను కలవాడు. నాలుగు చేతులు కలవాడు. పాశము, అంకుశము, దంతము మరియు వరదము అను నాలుగు ఆయుధములను నాలుగు చేతులతో ధరించువాడు. జెండాపై ఎలుకగుర్తు కలవడును ఎఱ్ఱని మేనిరంగు కలవాడును, విశాలమైన బొజ్జకలవాడును, చేటవంటి చెవులు కలవాడును.ఎఱ్ఱ వస్త్రము కలవాడును, శరీరమంతట ఎఱ్ఱని గంధమును పూయబడినవాడును, ఎఱ్ఱని పుష్పములచే పూజింపబడువాడును, భక్తులయెడల సంపూర్ణమైన అనుకంపము, దయావాత్స్యల్యములు కలవాడును, సమస్త జగత్తుకు మూలకారణుడగు అఖండుడును, నాశరహితుడగును,ప్రకృతి పురుషులకంటెపరుడైనను సృష్టికి పూర్వము సగుణరూపముతో నుండువాడును అట్టి గణాధ్యక్షుని ఎవడు నిత్యము ధ్యానించునో వాడు యోగములలో శ్రేష్ఠుడగు యోగి అగును.

10) నమో వ్రాతపతయే...' ఇది గణేశుని నామాష్టకము. (1) వ్రాతపతి (2) గణపతి (3) ప్రమధ పతి (4) లంబోదరుడు (5) ఏకేదంతుడు (6) విఘ్న నాశి (7) శివ సుతుడు (8) వరదమూర్తి ఈ విధముగా ప్రత్యేకనామములు చర్చించి పూజింపబడినది.

(దీని తరువాత భాగము ఫలశ్రుతి మొత్తము ఆవర్తనముల తరువాత ఈ ఫలశ్రుతిని ఒకసారి చదువవలయును.)

# పురుషసూక్తమ్

ఓమ్. తచ్ఛంయోరా వృణీమహే గాతుంయజ్ఞాయ। గతుంయజ్ఞపతయే। దైవీస్వస్తిరస్తునః। స్వస్తిర్మానుషేభ్యః। ఊర్ధ్వం జిగాతుభేజం। శంనో అస్తుద్విపదే। శంచతుష్పదే॥ ఓం శాంతి: శ్శాంతి:॥

తా॥ ప్రాప్తించిన రోగాదులకు ఉపశమన కారణమును, రాబోవు రోగాదులకు నివారణ కారణమగు అరుణకేతుకమను పేరు గల కర్మను అభిముఖమున (ఎదురుగా నుండి లేక అనుకూలమగుటకు) ప్రార్థించుచున్నాము. ఆ అరుణకేతుకమందు అనుష్ఠింపబడబోవు క్రతువు యోగ్యముగా ప్రవర్తించుటకు అభిముఖమున ప్రార్థించుచున్నాము. యజ్ఞపతియగు యజమానికి అనుకూల ఫలప్రాప్తికై అభిముఖమున ప్రార్థించుచున్నాము. మాకు దేవతలచే సంపాదించబడిన క్షేమము కల్గు గాక. ఇటుపైన సర్వాపన్నివారణమును పొందుదు గాక. మా మనుష్యులకు సుఖము కల్గుగాక. మా పశువులకు సుఖము కల్గుగాక. ప్రణవమును ప్రతిపాదంపబడిన ఓ పరమాత్మా ! జ్వర శిరోవ్యథాదులవలన కల్గు అధ్యాత్మిక తాపముచే మాకు కల్గు విఘ్నములు శాంతించుగాక. చోర వ్యాఘ్రాదులవలన కల్గు ఆది భౌతిక తాపముచే మాకు కల్గు విఘ్నములు సొంతించుగాక. యక్షరాక్షసాదులవలన కల్గు అదిదైవికతాపముచే మాకు విఘ్నములు శాంతించుగాక.

2. సహస్రశీర్ షాపురుషః। సహస్రాక్షస్సహస్రపాత్ సభూమింవిశ్వతో వృత్వా అత్యతిష్ఠద్దశాంగులమ్। పురుషయేవేదగ్ం సర్వమ్। యద్భూతం యచ్చ భవ్యం॥ ఉతామృతత్వస్యేశానః యదన్నేనాతిరోహతి। ఏతవానస్యమహిమా॥అతో జ్యాయాగ్శ్చపూరుషః॥

తా॥ మనకు కనిపించు ఈ ప్రపంచమంతయు పరమాత్మ యొక్క విరాట్ రూపము కావున ఆ పరమాత్మ ప్రపంచమందలి అన్ని జీవులలో ఉన్నాడు. అందువలన ఆయన అనేక శిరములు, నేత్రములు, పాదములు గలవాడని చెప్పుతురు. ఆయన బ్రహ్మాండము యొక్క లోపలను, వెలుపలను వ్యాపించి ఉన్నాడు. ఆయన పది అంగుళముల పరిశత్మైన

శరీరమును(ఉదరమున) ఉండును. ఆయనయే త్రికాలములందరి ప్రపంచముల స్వరూపుడు. తేజత్వమునకు అధీశుడగు ఆయన తన కారణావస్థను మీరి అన్నమును కారణమున జగదవస్థను పొందును కాని ఈ అవస్థ ఆయునకు కల్పితమే. తన మహిమచే ఆయన త్రికాలములయందు ఉండును. కాని ఆయన జగదవస్థను పొందగల్గిన శక్తి కంటే మిగుల అదికమగు సామర్థము కలవాడు.

3 పాదోస్య విశ్వాభూతాని। త్రిపాదస్యా మృతందివి త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః। పాదోస్యేహాభవాత్పునః। తతో విష్వఙ్వ్యక్రామత్। సాశనానశనే అభి। తస్మాద్విరాడజాయత। విరాజో అధిపూరుషః। సజాతో అత్యరిచ్యత। పశ్చాద్భూమి మథోపుం:॥

తా॥ ఈ ప్రపంచమందలి భూతములన్నియు ఆ పరమాత్మయొక్క నాల్గవ భాగముగన్నవి. ఆయన యొక్క మిగిలిన మూడు వంతుల రూపము స్వయం ప్రకాశరూపమునందు నాశరహితమై ఉన్నది. ఆ రూపముగల పరమాత్మ జనన మరణాధియుత దేహముకంటే వేరుగనుండి, పంచభౌతిక దేహ గుణ దోషమున సంబంధము లేక గొప్పగ నున్నాడు. మొదట చెప్పిన ఆయన నాలఘవ భాగము మాయను పొంది, సృష్టి సంహార కర్మలు చేయుచున్నది. మాయా సంబంధము కల్గిన తరువాత దేవ, మర్త్య ఐర్యక్కులు మున్నగు చేతనాచేతనములందు వ్యాపించి ఉన్నది. ఆ పరమాత్ముడునుండి విరాట్ పురుషుడు పుట్టి భూమిని సృష్టించి, అందరి సకల దేహములందు జీవరూపుడుగ ఉండసాగెను. పిమ్మట దేవమనుష్య తర్యక్కులు మొదలగువాని సప్తధాతువుల దేహములను సృష్టించెను.

4. యత్పురుషేణ హవిషా। దేవా యజ్ఞమతన్వత। వసంతో అస్యాసీదాజ్యమ్। గ్రీష్మఇధ్మశ్శ రద్ధవిః। మప్తాస్యాన స్పరిధయః। త్రిస్సప్తసమిధఃకృతా। దేవా యత్యజ్ఞంతన్వానాః। అబధ్నన్పురుషం పశుమ్। తం యజ్ఞం బర్హి'ప్రౌక్షన్। రుర్షుంజాత మగ్రతః

తా॥ మొట్టమొదట విరాట పురుషుడు దేవ సృష్టి చేసెను. అంతట ఆ దేవతలు అనంతర సృష్టి చేయు సావర్త్యము పొందుటకు ఒక యజ్ఞము చేయదలచిరి. అప్పటికి తక్కిన సృష్టి జరిగి ఉండనందున వారికి ఆ

యజ్ఞమునకు హవిస్సులు దొరకలేదు. కాన అప్పుడు వారు ఆ(విరాట్) పురుష స్వరూపమునే హవిస్సుగ భావించి, మానస యజ్ఞము సాగించిరి. అప్పుడు ఆ యాగమునకు వలసిన ఆజ్యము - (నెయ్యి) కై వసంతఋతువును, పురోడాశము(హవిస్సు)నకు శరదృతువును తమ మనమున భావన చేసిరి. ఆ యజ్ఞమునకు గాయత్రి మున్నగు ఛందస్సులు ఏడు మేరలుగను, ఆ ఏడింటితో ఏర్పడిన ఇరువదియొక్కంటిని సమిధలుగను భావించిరి. అంతవారు ఆ పురుషస్వరూపమును స్తంభమునకు కట్టి, విశసనము చేసిరి.

5. తేన దేవా అయజంత। సాధ్యాఋషయశ్చయే। తస్మాద్య జ్ఞాత్సర్వహుతః। సంభృతం పృషదాజ్యమ్। పశూగ్‌స్తాగ్‌శ్చ క్రేవాయవ్యాన్। ఆరణ్యా న్గ్రామ్యాశ్చయే। తస్మాద్యజ్ఞాత్సర్వహుతః। ఋచస్సామాని జజ్ఞిరే। ఛందాగ్‌ంసి జజ్ఞిరేతస్మాత్। యజుస్తస్మాదజాయత॥

తా॥ అట్టి దేవతలు, సాధ్యులు, ఋషులు కలసి చేసిన ఆ మానస యజ్ఞము నుండి 'పృషత్' అనెడు నేయి సంపాదింపబడెను. వాయుదేవతాకములగు పశువులను, గ్రామములలోనుండి ఆవులు మున్నగునవియు, వేదములను గాయత్రి మున్నగు ఛందస్సులును పుట్టను.

6. తస్మాదశ్వా అజాయేత। యేకేచోభయాతః। గావోహజజ్ఞిరేతస్మాత్। తస్మాజ్జాతా అజావయః యత్పురుషం వ్యదధుః। కతిధావ్యకల్పయన్। ముఖం కిమ స్యకౌ బాహూ। కావూరూ పాదావుచ్యేతే। బ్రాహ్మణోస్యముఖమాసీత్। బాహూరాజన్యఃకృతః॥

తా॥ మానస యజ్ఞము నుండి గుఱ్ఱములు, నోటిలోపై, క్రింది భాగములతో దర్శితములుగల గాడిదలు మున్నగునవి,ఆవులు, మేకలు,గొఱ్ఱెలును పుట్టెను. దేవతలు విరాట్రూపుని సంకల్పముచే పుట్టించినపుడు అనేక విధ కల్పనములు చేరి (ఆ విరాట్పురుషునికి ముఖము, బాహువులు ఏవియో చెప్పబడుచున్నవి. ఆయన ముఖము బ్రాహ్మణుడు, బాహువులు, క్షత్రియులు.

6. ఊరూత దస్యయద్వైశ్యః। పద్భ్యాగ్‌ం శూద్రో అజాయత। చంద్రమా మనసో దాతః। చక్షోస్సూర్యో అజాయత। ముఖాదింద్రశ్చాగ్నిశ్చ। ప్రాణాద్వాయు

రజాయత। నాభ్యాఅతీదంతరిక్షమ్। శీర్ష్ణోద్యౌస్సమవర్తత। పద్భ్యాం భూమిర్దిశశ్శ్రోత్రాత్। తథానోకాగ్ం అకల్పయన్॥

తా॥ ఆ విరాట్పురుషుని తొడలనుండి వైశ్యులు, పాదములనుండి శూద్రులు పుట్టిరి. ఆయన మనస్సునుండి చంద్రుడును, నేత్రమునుండి సూర్యుడును, ముఖమునుండి ఇంద్రుడును, అగ్నియును పుట్టిరి. ప్రాణమునుండి వాయువును, నాభినుండి అంతరిక్షమును ఏర్పడెను. ఆయన శిరము వలన ద్యులోకమును, పాదములవలన భూమి, చెవులనుండి దిశలను, లోకములను దేవతలు కల్పించిరి.

7. వేదాహమేతంపురుషం మహాంతమ్। ఆదిత్యవర్ణం తమసస్తుపారే సర్వాణి రూపాణి వచిత్యధీర:। నామానికృత్వా భి వదన్ యదాస్తే ధాతా పురుస్తాద్య ముదాజహార। శక్ర:ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్ర: తమేవం విద్వా నమృత ఇహ భవతి। నాన్య: పన్థా అయనాయవిద్యతే। యజ్ఞేన యజ్ఞ మయజంత దేవా:। తాని ధర్మాణి ప్రథమో న్యాసన్। తాహనాకం మహిమానస్సచన్తే। యత్ర పూర్వేసాధ్యాస్సంతిదేవా:॥

తా॥ ధీరుడె అధికముగ సమస్త స్వరూపములను నిర్మించి, వానికి పేర్లు పెట్ట అంతటను వ్యాపించిఉన్న ఆ విరాట్పురుషుని మహా అధికునిగా, సూర్యకాంతి ప్రకాశవంతునిగా, నేను తెలుసుకొనుచున్నాను. ఆయన అజ్ఞానమును అంధకారమునకు అవతలనున్నాడు. ధాత బ్రహ్మచే చెప్పబడినవాడును, ఇంద్రునిచే బాగుగా నెఱుగబడి, నలుదిక్కుల ప్రసిద్దినొందబడినవాడును అగు విరాట్పురుషుని ఈ పై ప్రకారముగ తెలిసికొనిన జ్ఞానవంతుడు ఈ జన్మమునందే అమృతత్వము నొందును. మోక్షము నొందుటకు ఇది యొక్కటియే మార్గము. దేవతలు మానస యజ్ఞముచే యజ్ఞ స్వరూపుడగు ఆ విరాట్పురుషుని పుట్టించిరి. అందువలన ఆ విరాట్పురుషుని ధర్మములు (కార్యములు) ముఖ్యములయ్యెను. ఆ విరాట్పురుషుని గూర్చిన జ్ఞానమునొందిన మహానుభావులగువారు, పూర్వపు సాధ్యులు ఉందునట్టి ఆ స్వర్గంను ఈ భూలోకముననే పొందుదురు.

8. అద్భ్యస్సంభూత: పృథివ్యైరసాచ్చ। విశ్వకర్మణస్సమవర్త తాధి। తస్య

త్వష్టావిదధద్రూపమేతి। తత్పురుషస్య విశ్వమాజాన మగ్రే। వేదాహ మేతం పురుషం మహాంతమ్। ఆదిత్యవర్ణం, తమస: పరస్తాత్। తమేవం విద్వానమృత ఇహ భవతి। నాన్యం పంథావిద్యతేయనాయ। ప్రజాపతిశ్చరతి గర్భే అంత:। అజాయమానో బహుధావిజాయతే॥

తా॥ నారాయణుడు నీటినుండి పుట్టెను. నీటి నుండి పృథ్వి పుట్టెను. ఇది ముఖ్యముగా పరమేశ్వరుని వలన జరిగెను. ఈ బ్రహ్మాండమునకు పరమేశ్వరుని అంశమగు విరాట్పురుషుడు యజమాని, విశ్వకర్మయగు జగదీశ్వరుడు ఆయనకుజగద్రూపమును అనుగ్రహించెను. అట్టి విరాట్పురుషునిచే సృష్టియొక్క ఆదియందు సమస్త ప్రపంచము రచించబడెను. ఇట్టి పురుషుని గొప్పవానిగను, అజ్ఞానమునకు పరమున సూర్యునివలె ప్రకాశించువాడనియు తెలిసికొని, ఆయనను ధ్యానించు మహాజ్ఞానులు ఈ భూలోకమునను అమృతత్వము నొందుదురు. అమృతత్వము నొందుటకు ఇంతకంటె వేరే మార్గములేదు. ప్రజాపతి పుట్టుకలేనివాడైనను, ఈ బ్రహ్మాండములోనున్నను, ఆయన ఈ ప్రపంచమున అనేక రూపములుగ పుట్టును.

9. తస్య ధీర:పరిజానంతి యోనిమ్। మరీచీనాంప ద మిచ్ఛంతి వేధస:। నమో రుచాయ బ్రాహ్మయే। రుచం బ్రాహ్మం జనయంత:। దేవా అగ్రేతదబ్రువన్। యస్త్వేం బ్రాహ్మణోవిద్యాత్। తస్యదేవా అసన్వశే। హ్రీశ్చతే లక్ష్మీశ్చ పత్న్యౌ అహోరాత్రే పార్శ్వే నక్షత్రాణిరూపమ్। అశ్వినౌవ్యాత్తమ్। ఇష్టం మనిషాణ। అముం మనిషాణ సర్వం మనిషాణ॥

తా॥ జ్ఞానులు ఆ ప్రజాపతి యొక్క స్వరూపము నెఱుంగుచున్నారు. బ్రహ్మ, మరీచి మున్నగువారి స్థానములను కోరుచున్నారు. దేవతల కొరకు సర్వత్ర ప్రకాశించు వాడును. దేవతల పురోభివృద్ధిని చేయువాడును, దేవతలకంటె ముందుగా పుట్టినవాడును అగు ఆ బ్రహ్మమునకు నమస్కారము. సృష్టియొక్క ఆదియందు సమస్త దేవతలు ఆ బ్రహ్మమును గూర్చి, 'ఓ పరమాత్మ! పైన చెప్పిన ప్రకారము తెలిసికొనిన బ్రాహ్మణునికి జ్ఞానునికి సమస్త దేవతలును వశమందు ఉండిరి. అజ్ఞా దేవియు, శ్రీ (లక్ష్మి) దేవియు నీకు భార్యలు,రాత్రి దినములు నీకి పార్శ్వములు, నక్షత్రము నీ రూపము, అశ్విని దేవతలునీకు ముఖము(తెఱువబడిన నీ నోరు)

స్వామీ!మేము కోరునట్టి జ్ఞానమును ప్రసాదింపుము. ఆత్మజ్ఞాము దయచేయుము. సర్వమైన ఐహికాముష్మికములను అనుగ్రహింపుము'. అని ప్రార్థించిరి.

**హరి: ఓం తత్సత్ బ్రహ్మార్పణమస్తు.**

10. ఓం తచ్ఛం యోరా వృణీమహే. గాతుం యజ్ఞాయ, గాతుం యజ్ఞపతయే, దైవీస్వస్తిరస్తున: స్వస్తిర్మానుషేభ్యః ఊర్ధ్వం జిగాతు భేషజమ్, శంనో అస్తుద్విపదే, శం చతుష్పదే॥

**ఓం శాంతి: శ్శాంతి: శ్శాంతి:**

తా॥ ప్రాప్తించిన రోగాదులకు ఉపశమనకారణమును, రాబోవు రోగాదులకు నివారణ కారణమును అగు అరుణకేతకమగు పేరుగల కర్మము అభిముఖమున (ఎదురుగా నుండి లేక అనుకూలమగుటకు) ప్రార్థించుచున్నాము. ఆ అరుణకేతకమందు అనుష్ఠింపబడబోవు క్రతువు యోగ్యముగా ప్రవర్తిల్లుటకు అభిముఖమున ప్రార్థించుచున్నాను. మాకు దేవతలచే సంపాదింపబడిన క్షేమము కల్గుగాక, పుత్రాదులకు క్షేమము కల్గుగాకా. ఇటు పైనా సర్వానిష్టనివారనమును పొందుసుగాకా, మా మనుష్యులకును సుఖము కల్గుగాకా. మా పశువులకును సుఖము కల్గుగాకా, ప్రణవమును ప్రసాదింపబడిన ఓ పరమాత్మాజ్వర శిరోవేదాదువలనా కలుగు ఆధ్యాత్మిక తాపముచే మాకు కలగు విఘ్నములు శాంతించునుగాకా, చోర వ్యాఘ్రాదులవలనా కల్గు అధి భౌతిక తాపముచే మాకు కల్గు విఘ్నములు శాంతించును గాక, యక్షరాక్షసాదుల వలన కల్గు అది దైవిక తాపముచే మాకు కల్గు విఘ్నములు శాంతించు గాక.

**పురుషసూక్తము సమాప్తము.**

# శ్రీ సూక్తమ్

హిరణ్య వర్ణాం హరిణీం సువర్ణ రజ తస్రజామ్।
చన్ద్రాం హిరణ్మయీం లక్ష్మీంజాతవేదో మమావహ॥

తా॥ ఓ అగ్నిదేవా! (ఓ జాతవేదా) బంగారముయొక్క కాంతివంటి కాంతి, పచ్చని వర్ణమును కలిగి, బంగారము, వెండి పూలదండచే అలంకరింపబడి చంద్రునివలె మనోరంజకము, సువర్ణరూపము అగు శ్రీదేవిని (లక్ష్మీ దేవిని) నీవు నాకొఱకు ఆహ్వానింపుము.

తామ్మ ఆవహజాతవేదో లక్ష్మీ మనపగామినీమ్।
యస్యాం హిరణ్యం విన్దేయం గామశ్వమ్పురు షానహమ్॥

తా॥ ఓ జాతవేదా! ఆ లక్ష్మీ దేవివలన వెం టనే నాకు బంగారమును, ఆవులను, గుఱ్ఱములను, పురుషులను (పుత్రులను) ప్రాప్తింపును, కాన దయతో నాకొఱకు పిలువుము(నీవు పిలిచినచో, ఆ దేవత్వరగా సాక్షాత్కరించును).

అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాదప్రబోధినీమ్।
శ్రియన్దేవీ ముపహ్వయే శ్రీర్మా దేవీ జుషతామ్॥

తా॥ శ్రీ దేవి గుఱ్ఱములు పూన్చబడిన రథ మధ్యమున నుండును. ఆ దేవి తన సన్నిధినుండి ఏనుగుల(ఘీంకార్యముల) చే మేలుకొనబడును. అట్టి ప్రకాశమానయగు శ్రీలక్ష్మీ దేవిని నేను ప్రార్థనా పూర్వకముగ ఆహ్వానించుచున్నాను. ఆ మహాలక్ష్మి నా పైన అనుగ్రహముచే నాకు సాక్షాత్కరించి నాకు లభించుగాక.

కాంసోస్మి తాం హిరణ్య ప్రాకారామార్ద్రాం జ్వలంతీం తృప్తాం తర్పయన్తీం।
పద్మేస్థితా మ్పద్మవర్ణాన్తామి హోపహ్వయే శ్రియమ్॥

తా॥ శ్రీదేవి అవాఙ్మానసగోచరముగు బ్రహ్మస్వరూపురాలు. (అనుగ్రహ చిహ్నముగు) చిఱునవ్వుతో గూడియుండును. బంగారు ఆభరణములు కలది. క్షీరసాగరము నుండి జనించినది కాన తడిసియుండును.

దేదీప్యమానముగ ప్రకాశించుచుండును. తృప్తి గలది. భక్తులకు తృప్తి కల్గించును. అట్టి శ్రీలక్ష్మీదేవి నాకు సాక్షాత్కరించుటకై ప్రార్థనాపూర్వకముగ ఆహ్వానించుచున్నాను.

చన్ద్రాంప్రభాసాం యశసాజ్వలన్తీంశ్రియ లోకేదేవజుష్టా ముదారామ్।
తాంపద్మినీమీంశరణ మహమ్ప్రపద్యే లక్ష్మీ ర్మేనశ్యతాంనాతం వృణే(వృణోమి)॥

తా॥ శ్రీ లక్ష్మీదేవి చంద్రునివలె రమణీయమైనది మిగుల ప్రకాశించును. ఆమె కీర్తి భువనములందు ప్రకాశించును. స్వర్గమున దేవతలామెను సేవింతురు. ఆ దేవి ఉదారగుణము కలది. తామరతీగ వలె నుండెను. అట్టి శ్రీ లక్ష్మీదేవిని నన్ను రక్షించు దేవతగా ఉపాసింతును. అందువలన ఓ లక్ష్మీదేవీ! నా దారిద్ర్యము నశించును గాక. పై లక్షణములు గల నిన్ను నేను రక్షకురాలుగ గ్రహింతును. పై లక్షణములు గల నిన్ను నేను రక్షకురాలుగ గ్రహింతును.

ఆదిత్యవర్ణే తపసే ధిజాతో వనస్పతి స్తవవృక్షోథబిల్వః
తస్య ఫలాని తపసానుద న్తుమాయన్త రాయాశ్చ బాహ్యాఅలక్ష్మీః

తా॥ సూర్య తేజము గల ఓ లక్ష్మీదేవీ! నీ తపముచే పుష్పింపకయే ఫలించు మారేడు చెట్టు పుట్టినది. తరువాత నీ తపమువలన ఆ బిల్వ వృక్షఫలములు నా ఓంతరింద్రియ బాహ్యేంద్రియముల అభాగ్యమును నశంపచేయునుగాక

ఉపైతు మానేవసఖః కీర్తిశ్చమణినాసహ।
ప్రాదుర్భూతోస్మి రాష్ట్రేస్మిన్కీర్తి మృద్ధిందదాతుమే॥

తా॥ ఓ లక్ష్మీ దేవీ! ధనపతియగు కుబేరుడును, చింతామణితోడి కీర్త (దక్షకన్య) యు, నాకు లభింతురు గాక! నేను ఈ దేశమున జన్మించితిని. నాకు కీర్తియు, సమృద్ధియు కల్గుగాక!

క్షుత్పిపాసామలాం జ్యేష్ఠామలక్ష్మీర్నాశయామ్యహమ్।
అభూతి మసమృద్ధిఞ్చ సర్వాన్నిర్ణుదమేగృహాత్॥

తా॥ ఓ శ్రీదేవీ! ఆకలి దప్పులచే మలినరూపురాలగు జ్యేష్ఠాదేవి అనెడు లక్ష్మీ

దేవతను నేను నశంపచేయుచున్నాను. అభాగ్యమును, అసమృద్ధిని అంతను నేను నా ఇంటి నుండి బయటకు పంపుదును.

గంధద్వారాందురాధర్షాంనిత్యపుష్టాంకరీశిణీమ్।
ఈశ్వరీగ్ంం సర్వభూతానాంతా మిహోపహ్వయేశ్రియమ్॥

తా॥ లక్ష్మీదేవి పరిమళస్వరూపము ఎవరికిన పోరశక్యము కానిది. ఎల్లప్పుడు పుష్ట అయినది. ఆమెకు ఆవులు, గుఱ్ఱములు అధికము. ఆమె సర్వప్రాణులకు ఆశ్రయ (రక్షకురాలు). అట్టి లక్ష్మీదేవిని నేను ఈ లోకమున సేవింప, అనుగ్రహింపుమని ప్రార్థింతును.

మనస కామ మాకూతిం వాచస్సత్యమ్మశీమహి।
పశునాగం రూప మన్నస్యమయి ం శ్రయతాం యశః॥

తా॥ మనోరథమును సంకల్పమును, సత్యవాక్కును, పాడిపంటలను, నాకు సమృద్ధిగ లభింతుగాక! సంపద, కీర్తులు నాకు ప్రాప్తించుగాక.

కర్దమేన ప్రజాభూతా మయిసమ్భవ కర్దమ।
శ్రియావాసయ మేకులేమాతరంపద్మ మాలినీమ్॥

తా॥ ఓ కర్దమా! నా వలన శ్రీదేవి సుపుత్రవతి అయినది పుత్రుడవైన నీవు నా గృహమునసుందుము. కమలహారయగు నీజనని శ్రీదేవి నా వంశమున నిరంతరము నివసించునట్లు చేయుము.

ఆపస్సజన్తుస్నిగ్ధాని చిక్లీత వసమే గృహే।
నిజదేవీమ్మాతరం శ్రియం వాసయ మేకులే॥

తా॥ దేవతలు స్నేహయుక్త కార్యములను కల్గింతురుగాక ఓ చిక్లీతుదా లక్ష్మీపుత్రా! నీవు నీ వంశమునసుండి, నీ తల్లియగు శ్రీదేవిని నా వంశమున నివసింపచేయుము.

ఆర్ద్రాంపుష్కరిణీ మ్పుష్టిమ్పింగళా మ్పద్మమాలినీమ్।
చన్ద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదోమ మవహ॥

తా॥ ఓ జాతవేదా! (అగ్నిదేవా) తడిసియుందు దేహముకలదియు, పుష్కరిణీయు, పుష్టికలదియు, పసుపుపచ్చికలదియు, కమలముల దండలు (కంఠమున) గలదియు, చంద్రునివలె రమణీయమైనదియు, బంగారు

రూపము కలదియు అయిన శ్రీలక్ష్మీదేవిని నా కొఱకు ఆహ్వానము చేయుము.

ఆర్ద్రాం యః కరిణీం యష్టిం సువర్ణాం హేమమాలినీమ్।
సూర్యాంహిరణ్మయీం లక్ష్మీంజాతవేదో మమావహ॥

తా॥ ఓ జాతవేదా! తడుపబడిన దేహముగలదియు చేతదండము కలదియు తంద్రియైనదియు, శ్రేష్ఠమగు దేహచ్ఛాయ కలదియు, కనకమాలికలు కలదియు, సూర్య ప్రవేశము కలదియు, సువర్ణరూపముకలదియు అగు లక్ష్మీదేవిని నా కొఱకు నీవు పిలువుము.

తాం మ ఆవహజాతవేదో లక్ష్మీ మనపగామినీమ్।
యస్యాం హిరణ్య ప్రభూతం గావో దాస్యోశ్వాన్ విన్దేయం పురుషానహమ్॥

తా॥ ఓ అగ్నిదేవా! శ్రీలక్ష్మీ నన్ను అనుగ్రహించినచో నాకు అధికమగు బంగారమును గోవులను, సేవకురాండ్రను, గుఱ్ఱములను అవులను నాకు ప్రాప్తించును కావున లక్ష్మీదేవిని నా కొఱకు నీవు ఆవాహనము చేయుము. శ్రీసూక్తము యొక్క ఫలశ్రుతిగూడ నిచ్చట చెప్పబడుచున్నది.

యః శుచి-ప్రయతో భూత్వాజుహుయా దాజ్య మన్వహమ్॥
శ్రియః పంచదశర్చంచ శ్రీకామస్సతతం జపేత్॥

తా॥ శ్రీకాముడు (ధనము కోరువాడు) శుచియై ప్రయత్నముతో (శ్రద్ధతో ప్రతిదినము) సూక్తము పదలు పై పదునైదు ఋక్కులను పఠించవలె. ఆమంత్రములతో హోమము చేయవలయును.

ఆనంద: కర్దమశ్చైవ చిక్లీతు ఇతి విశ్రుతాః।
ఋషయస్త్రితయః పుత్రాస్స్వయం శ్రీదేవి దేవతా॥

తా॥ ఆనందుడు, కర్దముడు, చిక్లీతుడు అను ప్రసిద్ధులగు ముప్పురును శ్రీదేవి యొక్క పుత్రులు, వీరు శ్రీసూక్తమునకు ఋషులు, శ్రీదేవయే దేవత.

పద్మాననేపద్మ ఊరుపద్మాక్షిపద్మ సంభవే।
త్వమ్మాంభజస్వ పద్మాక్షియేన సౌఖ్యం లభామ్యహమ్॥

తా॥ పద్మాసనమును కల్గిన దేవీ! పద్మముల వంటి నేత్రములు కల్గిన మాతా! పద్మమునందు జన్మించిన అంబా! నీవు నాయందు అనుగ్రహముతో

నుండుము ఓ పద్మాక్షీ! అందువలన నాకు సర్వవిధములగు సౌఖ్యము లభించును.

అశ్వదాయీగోదాయీ ధనదాయీ మహాధనే।
ధనంమే జుషతాం దేవి సర్వకామార్థసిద్ధయే॥

తా॥ శ్రీదేవి! నీవు అశ్వములను అనుగ్రహింతువు. గోవులను ప్రసాదింతువు. మహాధనమును ఇత్తువు. సర్వకామముల, ప్రయోజనముల సిదిధకొఱకు నన్ను ధనమును అనుభవింప జేయుము.

పుత్రపౌత్రధనం ధాన్యం హస్త్యశ్వాజావిగోరథమ్।
ప్రజానాం భవసి మాతా ఆయుష్మంతం కరోతుమామ్।
చంద్రాభాంలక్ష్మీ మీశానం సూర్యాభాం శ్రియమీశ్వరీమ్।
చంద్రాసూర్యాగ్ని సర్వాభాం శ్రీమహాలక్ష్మీముపాస్మహే॥

తా॥ శ్రీమాతా! నీవు ప్రజలకు పుత్రులను, పౌత్రులను (కుమారుని) కుమారులను ధనమును, ధాన్యమును, ఏనుగులను, గుఱ్ఱములను, మేకలను, గొఱ్ఱెలను రథమును అనుగ్రహింతువు. నన్ను దీర్ఘాయుష్మంతునిగ చేయుము. చంద్రునివలె ప్రకాశము గలదియు, సర్వేశ్వరియు, సూర్యునివలె ప్రకాశము గలదియు, దేవియు, ఈశ్వరీయు, చంద్ర, సూర్య అగ్నులవలె ప్రకాశము గలదియు అయిన శ్రీ మహాలక్ష్మీ దేవిని నేను ఉపాసింతును.

ధనమగ్నిర్ధనం వాయుర్ధనం సూర్యోధనం వసు:।
ధన మింద్రో బృహస్పతి ర్వరుణం ధనమశ్నుతే॥

తా॥ (శ్రీదేవి) నీ అనుగ్రహమున, అగ్నిదేవుడును, వాయుదేవుడును, సూర్యుడును, వసుదేవులును, దేవాధిపతి ఇంద్రుడును, దేవగురుడగు బృహస్పతియు, వరుణుడును ధనమునుపొందచున్నారు.

వైనతేయసోమం పిబ సోమం పిబతు వృత్రహా।
సోమంధనస్య సోమినో మహ్యాం దదాతు సోమిని।

తా॥ శ్రీ లక్ష్మీదేవీ! నీ అనుగ్రహమునవైనతేయా! (ఓ గరుడుడా) సోమమును త్రాగుము. వృత్రారియగు దేవేంద్రుడు సోమమును త్రాగెను. దయతో నాకు సోమినుల ధనమగు సోమమును అనుగ్రహింపుము.

నక్రోధోనచ మాత్సర్యం నలోభో నాశుభామతిః।
భవంతికృత పుణానాం భక్తానాం శ్రీసూక్తం జపే త్సకదా॥

తా॥ సదా ఈ శ్రీసూక్తి జపమును చేయు పుణ్యాత్ములగు భక్తుల కోపము నశించును. మాచ్చర్యమును నశించును. లోభము ఉండదు. మదియందు అశుభలోచనలు ఉండవు.

వర్షంతు తేవిభావరిదివో అభ్రస్య విద్యుత॥
రోహంతు సర్వబీజా న్యవబ్రహ్మద్విషోజహి॥

తా॥ శ్రీదేని! నే ఆకాశ సంబంధమైన మేఘముల విద్యుత్తు చక్కగ వర్షించుగాక. అందువలన సర్వ ఔషధుల బీజములు మొలకెత్తును. మాతా! నాజ్ఞానమును రక్షించుము. నా శత్రువులను నాసనము చేయుము.

పద్మప్రియే పద్మినిపద్మహస్తే పద్మాలయేపద్మ దళాయతాక్షి విశ్వప్రియే ।
విష్ణుమనోనుకూలేత్వత్పాదపద్మంమయు సన్నిధత్స్వ॥

తా॥ ఓ పద్మప్రియా! పద్మినీ! పద్మహస్తా! ఓ పద్మాలయా! పద్మ దళాయతాక్షి! వశ్వరియా! ఓ విష్ణుమనోనుకూలా! అనుగ్రహించి నీ పాద పద్మముల సన్నిధిలో సదా నా హృదయము నుందనిమ్ము.

యసాపద్మాసనస్తా విపుల కటితటీ పద్మ పత్రాయతాకీ ।
గంభీర వర్తనాభీ స్తనభరణ మితాశుభ్ర వస్త్రోత్తరియా ।
లక్ష్మీర్దివ్యైర్గజేంద్రై ర్మణిగణఖచితై స్నాపితా హేమకుంభై
**నిత్యంసాపద్మహస్తా మనువసతు గృహేసర్వమాంగళ్యయుక్తా॥**

తా॥ శ్రీదేవి పద్మమున కూర్చుండియుంజునుయ ఆ దేవి విస్తరించిన కటి ప్రదేశము కలది. పద్మపాతములవలె విశాలమగు నేత్రములు కలది. నీటి సుడిగుండము వలె లోతు అగు నాభి కలది. ఆమె తన స్తనభారమున వేగియుండును. ఆమె స్వచ్ఛమగు వస్త్రోత్తరీయ సంయుక్త దివ్య గజరజములను, వివిధ మణిగణఖచితములగు కనకకుంభములచే అభిశేకిశ్రీపబడుచుండును. ఆమెకు హస్తములందు తామరపూలుండును. ఆమె సమస్త శుభములతో కూడియుండును. (భక్తులకు వని ననుగ్రహించును) అట్టి శ్రీ లక్ష్మీదేవిని సదా నా గృహసందు స్థిరముగ నుండుటకు, అనుగ్రహించుజకు ప్రార్థించుదును.

లక్ష్మీమ్ క్షీరసముద్ర రాజతనయామ । శ్రీరంగ దామేశ్వరీమ్ ।
దాసీ భూత సమస్త దేవ వనితామ్ లోకైక దీపాంకురామ్ ।
శ్రీ మన్మధ కటాక్ష లబ్ధ విభవ బ్రహ్మేంద్ర గంగాధరామ్ ।
త్వాంత్రైలోక్య కుటుంబినిం సరసి జామ వందే ముకుంద ప్రియామ్ ॥

తా॥ శ్రీ లక్ష్మీదేవి క్షీరసముద్రరాజు యొక్క పుత్రిక. ఆమె వైకుంఠమునకు ఈశ్వరి. సమస్త దేవకాంతలు ఆమెకు సమస్తోపచారములు చేయు దాసీ జనులు, ఆమె సమస్త లోకములను ప్రకాశింపచేయుగల దీపకళవంటిది. ఆమె చల్లని కడగంటి చూపులచే బ్రహ్మ, ఇంద్రుడు, శివుడు సమస్త వైభవములను పొందిరి. ఆమెతు ఇలోకములే కుటుంబము, విష్ణుమూర్తి ఈ ప్రియురాలు, పద్మము నుండి ఉద్భవించినది. అట్టి శ్రీలక్ష్మీదేవికి నమస్కరింతును.

శుద్ధ లక్ష్మీ మోక్షలక్ష్మీర్జయ లక్ష్మీ సరస్వతీ ।
శ్రీర్లక్ష్మీ ర్వరలక్ష్మీశ్చ ప్రసన్నా మమ్ సర్వదా ॥

తా॥ శ్రీలక్ష్మీదేవియే శుద్ధ లక్ష్మి. ఆమెయే (స్వర్గ:ముక్తి: భుక్తి) లక్ష్మి. జయ (సిద్ధి) లక్ష్మి, సరస్వతీదేవి, వరలక్ష్మియు ఆమెయే. అట్టి శ్రీలక్ష్మీదేవి ఎల్లప్పుడు నాకు ప్రసన్నురాలు అగుగాక.

వరాంకుశవ పాశమ భీతీ ముద్రాంక రైర్వ అంతీమ కమలాసనస్థామ్ ।
బాలార్క కోర్ ప్రతీభాం త్రినేత్రాంభజేహమంబాం జగదీశ్వరేంతామ్ ॥

తా॥ జగదీశ్వరియగు శ్రీలక్ష్మీదేవి తన రెండు చేతులందు పాశమును, అంకుశమును ధరించి యుండును. తక్కిన రెండు చేతులతో ఒకటి వరముద్రతో రెండవది అభయముద్రతోను ఒప్పుచుండును. ఆమె కమలమునందు కూర్చుండును. కోటి బలసూర్యుల కాంతివంటి అనంతకాంతి గలది, ఆమెకు మూడు నేత్రములు. అట్టి అంబను నేను భజింతును.

సర్వమంగళమాంగల్యే శివే సర్వార్థ సాధకే ।
శరణ్యేత్ర్యంబికే దేవీ నారాయణీ నమోస్తుతే ॥

**ఓం శాంతి: శాంతి: శాంతి:**

తా॥ శ్రీదేవి సర్వమంగళ స్వరూపము కలది. ఆమె శివా, (శ్రీమాత, శ్రీలక్ష్మి,

శ్రీసరస్వతీ, ఉమాస్వరూపిణి) కాన శివా (పరమేశ్వరి) అనబడెను. ఆమె సర్వప్రయోజనములు సాధించగలది. ఆమె నారాయణుని సోదరియని కలదు). త్రినేత్రములు కలది(త్ర్యంబకుడగు శివుని ఇభార్య) అట్టి శ్రీలక్ష్మీదేవి ని ధ్యానింతును.

**హరి: ఓమ్ తత్సత్ బ్రహ్మార్పణమస్తు.**

**ఇతి శ్రీసూక్తమ్ సమాప్తం.**

**హరహర అభిషేక స్నానం సమర్పయామి.**

-----------------

శ్రీ సద్గురు సాయినాథ దేవతాభ్యోనమ- అలంకరణార్థే అక్షతాన్ సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథ వస్త్రోప వస్త్రార్థే వస్త్రం సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథ గంధం, అక్షతానం, కుంకుమద్రవ్యాణి

శ్రీ సద్గురు సాయినాథ పరిమళ ద్రవ్యాణి సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథ పుష్పాణి సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథ ధూప మాఘ్రాపయామి

శ్రీ సద్గురు సాయినాథ ఏకార్తిక దీపం దర్శయామి

శ్రీ సద్గురు సాయినాథ నైవేద్యం సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథ తాంబూలం సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథ దక్షిణాం సమర్పయామి

శ్రీ సద్గురు సాయినాథమంగళమహా నీరాజనం సమర్పయామి

(ఒక వత్తితో ఆరతి ఈయవలెన)

శిరిడీ మాఝే పండరిపూర । సాయిబాబా రమావర
బాబా రమావర । సాయి బాబా రమావర ॥ 1

శుద్ధ భక్తి చంద్రభాగా । భావ పుండలీక జాగా
పుండలీక జాగా దంద భావ పుండలీక జాగా ॥ 2

యాహో యాహో అవఘే జన । కరా బాబాంశీ వందన ॥
సాయిసి వందన । కరా బాబాసి వందన ॥ 3

గణు హ్మణే బాబా సాయి । ధావా పావా మాఝే ఆఈ ।
పావా మాఝే ఆఈ । ధావా పావా మాఝే ఆఈ ॥ 4

పుష్పములు వేయా వలను.

నమస్కరోమి ॥

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ మహారాజ్ కీ జై ।

**తాత్పర్యము –**

1 శిరడీ గ్రామము నాకు పండరీ క్షేత్రము లాంటిది. సాయిబాబాయే నాకు రమానాథుడు.

2. నా పవిత్రమైన భక్తియే చంద్రభాగ. పుండరీకుడు నా యొక్క భవనామయ రూపుడు.

3. రండి రండి సకల భక్త జనులారా! సాయిబాబాకు వందనములు సమర్పించుడు.

4. 'సాయిబాబా! పరుగెత్తుకుంటూ రా తండ్రి' అని గణు ప్రార్థిస్తున్నాడు.

**శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కీ జై**

శంఖధ్వనిం కుర్యాత్

(శంఖం ఊదవలెను)

# సంస్థాన అభిషేకము (అర్చన)

**(శ్రీబాబా సమాధికి భక్తులచే చేయించబడు పూజ)**

సమయము ఉదయము 7-00 గం॥

(దీపారాధనము చేయించి భక్తులకు కుంకుమ బొట్టు పెట్టి చదువునది)

అచమ్య- ఉద్దరిణితో నీరు తీసుకొని కుడిచేతిలో పోసుకొని పుచ్చుకొనుచు

1. కేశవాయస్వాహా
2. నారాయణాహాస్వాహా
3. మాధవాయస్వాహా
4. గోవిందాయనమః (అని చేతినుండి నీరు విడువవలయును. తరువాత)
5. విష్ణవేనమః
6. మధుసూధనాయనమః
7. త్రివిక్రమాయనమః
8. వామనాయనమః
9. శ్రీధరాయనమః
10. హృషికేశాయనమః
11. పద్మనాభాయనమః
12. దామొధరాయవమః
13. సంకర్షణాయనమః
14. వాసుదేవా
15. ప్రద్యుమ్నా
16. అనిరుద్దా
17. పురుషోత్తమా
18. అధోక్షజా

19. నారసింహా

20. అచ్యుతా

21.జనార్థనా

22. ఉపేంద్రా

23. హరయేనమః

24. శ్రీకృష్ణపరమాత్మనేనమః

ఓం ప్రణవస్య పరబ్రహ్మాఋషిః। పరమాత్మదేవతా దేవి గాయత్రి చందః ప్రాణాయామే వినియోగః ఓంభూః। ఓంభువః। ఓంగసువః। ఓంమః। ఓంజనః। ఓంతపః। ఓంగుసత్యమ్। ఓం తత్సవితుర్వరేణ్యమ్। భర్గోదేవస్యధీమహి। ధీ యోహాయోనప్రచోదయాత్। ఓమాపోజ్యోతి రసోమృతం బ్రహ్మాభూర్భువఃస్సువరోమ్॥

ఇతి ప్రాణావమ్య శ్రీ మన్మహా గణాధిపతయేనమః నిర్విఘ్నమస్తు।
సముఖశ్చైక దంతశ్చ, కపిలో గజకర్ణికః
లంబోదరశ్చ వికటో, విఘ్నరాజో గణాధిపః॥ 1

ధూమ్రకేతుర్గణాధక్షో, పాలచంద్రో గజానన-
ద్వాదశైతాని నమాని, య-పఠే చ్ఛృణ్ణుయాదపి। 2

విద్యారంభే వివాహేచ, ప్రవేశే నిర్గమేతథా।
సంగ్రామే సంకటేచైవ, విఘ్నస్తస్య నజాయతే ॥ 3

శుక్లాంబరధరమ్ విష్ణుం , శశివర్ణం చతుర్భుజం।
ప్రసన్నవదనం ధ్యాయే, త్సర్వవిఘ్నోపశాంతయే॥ 4

అభిప్సితార్థ సిద్ధ్యర్థం, పూజితోయః సురాసురైః
సర్వవిఘ్న హంసన్మై, శ్రీ మన్మహా గణాధిపతయేనమః॥ 5

సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధకే।
శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే॥ 6

సర్వదాసర్వకార్యేషు, నాస్తి తేషా మమంంగళమ్।
యేషాం హృదిస్థో భగవన్, మంగళాయతనం హరి॥ 7

తదేవ లగ్నం సుదినం తదేవ, తారాబలం చంద్రబలం తదేవ।
విద్యాబలం దైవబలం, లక్ష్మీపతే తేంఘ్రి యుగంస్మరామి॥ 8

యత్రయోగేశ్వర: కృష్ణో, యత్ర పార్థో ధనుర్ధర:
తత్ర శ్రీర్విజయొ భూతి,ర్ధ్రువా నీతి ర్మతిర్మమ॥ 9

సర్వేష్వారబ్ధ కార్యేషు త్రయస్త్రి భువనేశ్వర:।
దేవా దిశ్యంతు నస్సిద్ధిం, బ్రహ్మేశాన జనార్దన:॥ 10

శ్రీలక్ష్మీ నారాయణాభ్యానమ:
ఉమామహేశ్వరభ్యానమ:
వాణీ హిరణ్యగర్భాభ్యానమ:
శచిపురందరాభ్యానమ:
మాతా పితృభ్యానమ:
ఇష్టదేవతాభ్యోనమ:
కులదేవతాభ్యోనమ:
గ్రామదేవతాభ్యోనమ:
వాస్తుదేవతాభ్యోనమ:
సర్వేభ్యోదేవేభ్యోనమ:
సర్వేభ్యో బ్రాహ్మణేభ్యోనమ: ॥
ఇవమ్య ప్రాణానాయమ్య

**సంకల్పము:**

శుభాభ్యాం: శుభేశోభనే ముహూర్తే అద్యపృథివ్యాం। అద్యబ్రహ్మణ: ద్వితీయ ప్రరార్థే ం సశ్వేత వరాహ కల్పేవైవస్వత మనువంతరే కలియుగే కలి ప్రథమ చరణేభరతవర్షే భరతఖండే జంబుద్వీపే దండకారణ్యే దశేమేరోర్దక్షిణ దిగ్భాగె గోదావర్యా- దక్షిణ తీరే శాలి వాహనశకే బౌద్ధావతారే శ్రీ సాయిబాబా క్షేత్రే అస్మిన్ వర్తమానే చాంద్రమాన వ్యవహారిక ...నామ సంవత్సరే... అయనే...ఋతౌ...మాసే. పక్షా అద్యాందే అద్య.... వసరౌ శుభ నక్షత్రే శుభయోగే శుభకరణే ఏవం గుణ విశేషణ విశిష్ఠాయాం శుభతిథౌ... అస్మాకం సకుటుంబానాం

గోత్రం.... పేరు మమాత్మన- శ్రుతి స్మృతి పురాణోక్త క్షేమ స్థైర్య ఫల ప్రాప్త్యర్థం ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యం ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం శ్రీసాయినాథ దేవతా ముశ శ్రీసాయినాథ దేవతా ప్రీత్యర్థం యధా నీరితోపచారద్రవ్యై- ధ్యానావహానాది షోడశోపచారపూజనంచ కరిష్యే॥

(అని అక్షింతలు నీరు వదలవలెను)

తదం గత్వేన కలశారాధనంచ కరిష్యే।

కలశ దేవతాయైనమః। గంధాక్షత పుష్పం

సమర్పయామి।కలశోదకేన

పూజాద్రవ్యణి ప్రోక్ష్య, ఆత్మానం సంప్రోక్ష్య।

(నీటి పాత్రను పూజించి పువ్వుతో నీరును పూజా ద్రవ్యములపై చల్లి తనపై చల్లుకోవాలి)

నిర్విఘ్నతా సిద్ధర్థం మహాగణపతి పూజనం చ కరిష్యే।

శ్రీ మన్మహాగణాధి పతయే నమః।

(అని ఒక పోక తీసికొని పూజించవలెను. లేదా నమస్కరించవలయును)

వక్రతుండ మహాకాయ, సూర్య కోటి సమప్రభ।

నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా॥

శ్రీమన్మహాగణాధిపతయేనమ:సకలపూజార్థే గంధాక్షత

పుష్పాణి సమర్పయామి।

శంఖదేవతయైనమః।గంధాక్షతపుష్పంసమర్పయామి।

ఘంటదేవతాయైనమః।గంధాక్షతపుష్పంసమర్పయామి।

దీపదేవతాయైనమః।గంధాక్షతపుష్పంసమర్పయామి।

(దీపమునకు కుంకుమ పెట్టవలయును)

కలశోదకేన పూజాద్రవ్యాణి ప్రోక్ష్య ఆత్మానం సంప్రోక్ష్య కలశములోని నీరును శంకులో పొయ్యవలయును.

అపవిత్ర:పవిత్రోవా సర్వావస్థాం గతోపివా।

యస్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతర శ్శుచి-॥

(అని నీరు చల్లుకోనవలను)

## అథ ధ్యానమ్

(చేతిలో పువ్వులు అక్షంతలు తీసికొని ప్రార్థించవలెను) పాదుకలను స్పృశించవలెను.

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుర్గురుర్దేవో మహేశ్వరః।
గురుస్సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీ గురువేనమః॥
బ్రహ్మానందం పరమ సుఖదం కేవలం జ్ఞానమూర్తిం।
ద్వంద్వాతీతం గగన సదృశం తత్త్వమస్యాది లక్ష్యమ్॥
ఏకం నిత్యం విమల మచలం సర్వధీస్సాక్షిభూతం।
భావతీతం త్రిగుణరహితం సద్గురుం తన్నమామి।
ధ్యాయామి ధ్యానం సమర్పయామి।

సాయినాథాయనమః। ఆవాహనార్థే అక్షతాన్ సమర్పయామి।

సాయినాథాయనమః। ఆసనార్థే అక్షతాన్ సమర్పయామి।

సాయినాథాయనమః। పాదయోఃపాద్యం అక్షతాన్ సమర్పయామి।

సాయినాథాయనమః। హస్తయోః ఆర్ఘ్యం అక్షతాన్ సమర్పయామి।

సాయినాథాయనమః। ముఖే ఆచమనీయం అక్షతాన్ సమర్పయామి।

సాయినాథాయనమః। పయాది పంచామృతస్నానం అక్షతాన్ సమర్పయామి।

ఓం అప్యాయస్వ సమేతుతే విశ్వతః సేమ వృష్ణియమ్। 1
భవా అజ పస్య సంగథే॥
పయస్నానం సమర్పయామి।

ఓం దధిక్రావుణ్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః। 2
సురభినో ముఖాకరత్ ప్రణ అయూగంషి తారిషత్॥
దధిస్నానం సమర్పయామి।

ఓం ఘృతం మిమిక్షీరే ఘృతమస్య యోనిర్। 3

ఘృతేశ్రితో ఘృతమ వస్యధామ॥
అనుష్వధ మావహ మాదయస్వస్వాహా కృతమ్।
వృషభవక్షి హవ్యమ్॥
ఘృతస్నానం సమర్పయామి।

ఓం మధువాతా రుతాయతే। మధు క్షరంతి సింధవ:। 4
మాధ్వీర్న్న:సంత్వోషధీ: మధు నక్త ముతోషసి।
మధుమత్పార్థివగ్ రజ:। మధుద్యైరసుపితన: పితా
మధుమాన్నో వనస్పతి। ర్మధుమాగ్ం అస్తుసూర్య:।
మాధ్వీర్గావో భవంతున:।
మధుస్నానం సమర్పయామి।

ఓం స్వాదు:పవస్వ దివ్యాయ జన్మనే। 5
స్వాదురింద్రాయ సుహవేతునామ్నే।

బృహస్పత యే మధుమాగ్ం అదాభ్య:
శర్కరా స్నానం సమర్పయామి।

ఓం గంధద్వారాం దురాదర్షాం నిత్యపుష్టాం కరీషిమ్ 6
ఈశ్వరీగ్ం సర్వభూతానాం త్వామిహో పహ్వయె శ్రియమ్
షష్ఠేన గంధోదక స్నానం సమర్పయామి।

ఓం అపోహిష్ఠా మయోభువ: స్తాన ఊర్జే దధాతన:। 7
మహేరణాయ చక్షసే। యోవ: శివతమో రస:।
తస్య భాజయతే హనయ:। ఉశతీరివ మాతర:।
తస్మాఅరంగ మామవో యస్యక్షయాయ జిన్వథ।
అపోజన యథాచన:॥
శుద్ధోదక స్నానం సమర్పయామి।
శుద్ధోదక స్నానంతరేణ ఆచమనీయం సమర్పయామి।

జ్యేష్ఠాయనమః। స్నానం సమర్పయామి।

శ్రేష్ఠాయనమః। వస్త్రం సమర్పయామి।

కాలాయనమః। గంధం సమర్పయామి।

కలవి కరణాయనమః। అక్షతైః పూజాయామి।

బలావికరణాయనమః। బిల్వదళం సమర్పయామి।

బలాయనమః। ధూపమాఘ్రా సమర్పయామి।

బలప్రమథనా యనమః। ఏకార్తిక దీపం దర్శయామి।

సర్వభూత దమనాయనమః నైవేద్యం సమర్పయామి।

(పంచామృత శేషనైవేద్యం సమర్పయామి।)

తేజోసి తేజోమ యేచ్ఛా।

మంగళమహా నీరాంజనదీపం దర్శయామి।

మనోన్మనా యనమః

మంత్రపుష్పాంజలి సమర్పయామి నమస్కరోమి॥

అనయా పంచామృత పూజనేన భగవాన్ సర్వాత్మకః ప్రియతాం నమమ ప్రయతో భవతు॥ పూజా నిర్మాల్యం ఉత్తరే విసృజేత్। అభిశేతం కుర్యాత్

శ్రీ గణపతి అథర్వశీర్షము, పురుషసూక్తము, లక్ష్మీ సూక్తములో ఏదైనా చదువుకొనవచ్చును.

శ్రీ సాయినాథాయనమః ప్రతిష్ఠాపనార్థే అలంతరణార్థే అక్షితాన్ సమర్పయామి।

శ్రీ సాయినాథాయనమః వస్త్రోవ వస్త్రార్థే వస్త్రం సమర్పయామి।

శ్రీ సాయినాథాయనమః। గంధం సమర్పయామి।

అక్షతాశ్చ సురశ్రేష్ఠా కుంకుమోక్తా స్సుశోభితాః।

మయా నవేదతా భక్త్యా గృహాణ పరమేశ్వర॥

అక్షతాన్ సమర్పయామి।

శ్రీ సాయినాథాయనమః। హరిద్రకా చూర్ణం సమర్పయామి।
శ్రీ సాయినాథాయనమః। కుంకుమ ద్రవ్యాణి సమర్పయామి।
శ్రీ సాయినాథాయనమః। పరిమళద్రవ్యాణి సమర్పయామి।
మాల్యదీని సుగంధీని మలత్యా దీవైప్రభో।
మాయా హృతాని పూజార్థం పుష్పాణి ప్రతిగృహ్యతాం।
ఋతుకాలోద్భవ పుష్పాణి సమర్పయామి।
తులసీ పత్రాణి సమర్పయామి। బిల్వదళాని సమర్పయామి॥

## శ్రీ సాయినాథ అష్టోత్తర శతనామావళి

ఓం శ్రీ సాయినాథయనమః
ఓం లక్ష్మీనారాయణాయనమః
ఓం కృష్ణరామశివ మారుత్యాది రూపాయనమః
ఓం శేషాయినేనమః
ఓం గోదావరితట షిర్డీవాసినేనమః
ఓం భక్త హృదాలయాయనమః
ఓం సర్వహృన్ని లయాయనమః
ఓం భూతావాసాయనమః
ఓం భూత భవిష్యద్భావ వర్జితాయనమః
ఓం కాలాతీతాయనమః
ఓం కాలాయనమః
ఓం కాలకాలాయనమః
ఓం కాలదర్పదమనాయనమః
ఓం మృత్యుంజయనమః
ఓం అమర్త్యాయనమః

ఓం మర్త్యా భయప్రదాయనమ:

ఓం జీవధారాయనమ:

ఓం సర్వధారాయనమ:

ఓం భక్తావన సమర్థాయనమ:

ఓం భక్తావన ప్రతిజ్ఞాయనమ:

ఓం అన్నవస్త్రధాయనమ:

ఓం ఆరోగ్య క్షేమదాయనమ:

ఓం ధనమాంగల్య ప్రధాయనమ:

ఓం బుద్ధి సిద్ధిప్రధాయనమ:

ఓం పుత్రమిత్ర బంధుదాయనమ:

ఓం యోగక్షేమ వహాయనమ:

ఓం ఆపద్బాంధవాయనమ:

ఓం మార్గబంధవేనమ:

ఓం భుక్తి ముక్తి స్వర్గాపవర్గాదాయనమ:

ఓం ప్రియాయనమ:

ఓం ప్రీతి వర్ధనాయనమ:

ఓం అంతర్యామినేనమ:

ఓం సచ్చిదాత్మనేనమ:

ఓం నిత్యానందాయనమ:

ఓం పరమసుఖదాయనమ:

ఓం పరమేశ్వరాయనమ:

ఓం పరబ్రహ్మణేనమ:

ఓం పరమాత్మనేనమ:

ఓం జ్ఞానస్వరూపిణేనమ:

ఓం జగత: పిత్రేనమ:

ఓం భక్తానాం మాతృ దాతృ పితామహాయనమ:

ఓం భక్త భయప్రధాయనమ:

ఓం భక్త పరాధీనాయనమ:

ఓం భక్తానుగ్రహకరాయనమ:

ఓం శరణాగతవత్సలాయనమ:

ఓం భక్తి శక్తి ప్రదాయనమ:

ఓం జ్ఞానవైరాగ్య ప్రధాయనమ:

ఓం ప్రేమ ప్రేధాయనమ:

ఓం సంక్షయహృదయ దౌర్భల్యపాపకర్మ వాసనాక్షయ కరాయనమ:

ఓం హృదయగంధి భేధకాయనమ:

ఓం కర్మ ధ్వంసీనేనమ:

ఓం శుద్ధసత్వ స్థితాయనమ:

ఓం గుణాతీత గుణాత్మనేనమ:

ఓం అనంతకళ్యాణ గుణాయనమ:

ఓం అమిత పరాక్రమాయనమ:

ఓం జయినేనమ:

ఓం దుర్ధరాక్షోభ్యాయనమ:

ఓం అపరాజితాయనమ:

ఓం త్రిలోకేషు అవిఘాత గతయే నమ:

ఓం అశక్య రహితాయనమ:

ఓం సర్వశక్తి మూర్తయేనమ:

ఓం సురూప సుందరాయనమ:

ఓం సులోచనాయనమ:

ఓం బహురూప విశ్వమూర్తయే నమ:

ఓం అరుపావ్యక్తాయనమ:

ఓం అచింత్యాయనమ:

ఓం సూక్ష్మాయనమ:

ఓం సర్వాంతర్యామియే నమ:

ఓం మనోవాగతీతాయనమ:

ఓం ప్రేమమూర్తయే నమ:

ఓం సులభదుర్లభాయనమ:

ఓం అసహాయ సహాయాయనమ:

ఓం అనాథనాథ దీనబాంధవేనమ:

ఓం సర్వ భార భృతేనమ:

ఓం అకర్మనేక కర్మసుకర్మిణేనమ:

ఓం పుణ్యశ్రవణ కీర్తనాయనమ:

ఓం తీర్థాయనమ:

ఓం వాసుదేవాయనమ:

ఓం సతాంగతయేనమ:

ఓం సత్పారాయణాయనమ:

ఓం లోకనాథాయనమ:

ఓం పావనానఘాయనమ:

ఓం అమృతాంశవేనమ:

ఓం భాస్కర ప్రభాయనమ:

ఓం బ్రహ్మచర్య తపశ్చర్యాది సువ్రతాయనమ:

ఓం సత్యధర్మ పరాయణాయనమ:

ఓం సిద్ధేశ్వరాయనమః

ఓం సిద్ధసంకల్పాయనమః

ఓం యోగేశ్వరాయనమః

ఓం భగవతేనమః

ఓం భగవత్సాలాయనమః

ఓం సత్పురుషాయనమః

ఓం పురుషోత్తమాయనమః

ఓం సత్యతత్త్వ బోధకాయనమః

ఓం కామాధిషడ్వైరి ధ్వంసినేనమః

ఓం అభయేదానందాను బవప్రదాయనమః

ఓం సమసర్వమత సమ్మతాయనమః

ఓం శ్రీదక్షిణా మూర్తయేనమః

ఓం శ్రీ వెంకటేశ రమణాయనమః

ఓం అద్భుతానంద చర్యాయనమః

ఓం ప్రసన్నార్తి హరాయనమః

ఓం సంసార సర్వదుఃఖ క్షయకరాయనమః

ఓం సర్వ విత్సర్వతో ముఖాయనమః

ఓం సర్వాంతర్బహిస్థితాయనమః

ఓం సర్వమంగళ కరాయనమః

ఓం సర్వాభీష్టప్రదాయనమః

ఓం సమరస సన్మార్గ స్థాపనాయనమః

ఓం సమర్థ సద్గురు శ్రీ సాయినాథాయనమః

**శ్రీ సాయినాథ అష్టోత్తర శతనామావళి సమాప్తం**

# శ్రీలక్ష్మీ అష్టోత్తర శతనామావళి

(కుంకుమార్చన)

1 ఓం ప్రకృత్యైనమ:
2 ఓం వికృత్యైనమ:
3 ఓం విద్యాయైనమ:
4 ఓం సర్వభూతహిత ప్రదాయైనమ:
5 ఓం శ్రద్ధాయైనమ:
6 ఓం విభూత్యైనమ:
7 ఓం సురభ్యైనమ:
8 ఓం పరమాత్మికాయైనమ:
9 ఓం వాచేనమ:
10 ఓం పద్మాలయాయైనమ:
11 ఓం పద్మాయైనమ:
12 ఓం శుచయేనమ:
13 ఓం స్వాహాయైనమ:
14 ఓం స్వధాయైనమ:
15 ఓం సుధాయైనమ:
16 ఓం ధన్యాయైనమ:
17 ఓం హిరణ్మయైనమ:
18 ఓం లక్ష్మ్యైనమ:
19 ఓం నిత్య పుష్టాయైనమ:
20 ఓం విభావర్యైనమ:
21 ఓం అదిత్యైనమ:
22 ఓం దిత్యైనయ:
23 ఓం దీప్తాయైనమ:
24 ఓం వసుధాయైనమ:
25 ఓం వసుధారిణ్యైనమ:
26 ఓం కమలాయైనమ:
27 ఓం కాంతాయైనమ:
28 ఓం కామాక్ష్యైనమ:
29 ఓం క్రోధ సంభవాయైనమ:
30 ఓం అనుగ్రహప్రదీయైనమ:
31 ఓం బుద్ధయేనమ:
32 ఓం అనఘాయైనమ:
33 ఓం హరివల్లభాయైనమ:
34 ఓం అశోకాయైనమ:
35 ఓం అమృతాయైనమ:
36 ఓం లోకశోకవినాశిన్యైనమ:
37 ఓం ధర్మనిలాయాయైనమ:
38 ఓం కరుణాయైనమ:
39 ఓం లోకమాత్రయైనమ:
40 ఓం పద్మప్రియాయైనమ:
41 ఓం పద్మహస్తాయైనమ:
42 ఓం పద్మమాక్ష్యైనమ:
43 ఓం పద్మసుందర్యైనమ:
44 ఓం పద్మఉద్భవాయైనమ:
45 ఓం పద్మముఖ్యైనమ:
46 ఓం పద్మనాభప్రియాయైనమ:
47 ఓం రమాయైనమ:
48 ఓం పద్మమాలాధరాయైనమ:
49 ఓం దైవ్యైనమ:
50 ఓం పద్మిన్యైనమ:
51 ఓం పద్మగంధిన్యైనమ:
52 ఓం పుణ్యగంధాయైనమ:

53 ఓం సప్రసన్నాయైనమః:
54 ఓం ప్రసాదాభిముఖైనమః:
55 ఓం ప్రభాయైనమః:
56 ఓం చంద్రవదనాయైనమః:
57 ఓం చంద్రాయైనమః:
58 ఓం చంద్రసహోదర్యైనమః:
59 ఓం చతురుభుజాయైనమః:
60 ఓం చంద్రరూపాయైనమః:
61 ఓం ఇందిరాయైనమః:
62 ఓం ఇందుశీతలాయైనమః:
63 ఓం ఆహ్లోదజన్యైనమః:
64 ఓం పుష్టఅయినమః:
65 ఓం శివాయైనమః:
66 ఓం శివకర్యైనమః:
67 ఓం సత్యైనమః:
68 ఓం విమలాయైనమః:
69 ఓం విశ్వజనన్యైనమః:
70 ఓం పుష్టైయైనమః:
71 ఓం దారిద్ర్యనాశిన్యైనమః:
72 ఓం ప్రీతిపుష్కరిణ్యైనమః:
73 ఓం శాంతాయైనమః:
74 ఓం శుక్లామాలాంబరాయైనమః:
75 ఓం శ్రీయైనమః:
76 ఓం భాస్కర్యైనమః:
77 ఓం బిల్వనాలయాయైనమః:
78 ఓం వరారోహాయైనమః:
79 ఓం యశస్విన్యైనమః:
80 ఓం వసుంధరాయైనమః:
81 ఓం ఉదరంగాయైనమః:
82 ఓం హరిణ్యైనమః:
83 ఓం హేమమాలిన్యైనమః:
84 ఓం ధనధాన్యకర్యైనమః:
85 ఓం సిద్ధయైనమః:
86 ఓం సైన్యసౌమ్యాయైనమః:
87 ఓం శుభప్రధాయైనమః:
88 ఓం నృపవేశ్మగతానందాయైనమః:
89 ఓం వరలక్ష్మైనమః:
90 ఓం వసుప్రధాయైనమః:
91 ఓం శుభాయైనమః:
92 ఓం హిరణ్యప్రాకార్యయైనమః:
93 ఓం సముద్రతనయాయైనమః:
94 ఓం జయాయైనమః:
95 ఓం మంగళాయైనమః:
96 ఓం దేవ్యైనమః:
97 ఓం విష్ణు వక్షస్థలస్థితయైనమః
98 ఓం విష్ణుపత్న్యైనమః:
99 ఓం ప్రసన్నాక్ష్యైనమః:
100 ఓం నారాయణా సవయైనమః:
101 ఓం దారిద్ర్యధ్వంసిన్యైనమః:
102 ఓం దేవ్యేనమః:
103 ఓం సర్వోపద్రవవారిణ్యైనమః:
104 ఓం నవ దుర్గాయైనమః:
105 ఓం మహాకాళ్యానమః:
106 ఓం బ్రహ్మ విష్ణు
శివాత్మికాయైనమః:
107 ఓంత్రికాలజ్ఞాన
సంపన్నాయైనమః:
108 ఓం భువనేశ్వర్యైనమః:

శ్రీలక్ష్మీ అష్టోత్తర శతనామావళి సమాప్తం

శ్రీ సాయినాథాయనమః। ధూప మాఘ్రాపయామి॥
శ్రీ సాయినాథాయనమః। దీపం దర్శయామి॥
శ్రీ సాయినాథాయనమః। నైవేద్యం సమర్పయామి॥
(పంచామృతశేషనైవేద్యం సమర్పయామి)

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి।
పూర్వాపోశనం సమర్పయామి।
(హస్త ప్రక్షాళనం, ముఖప్రక్షాళనం, కరోద్వాసనం)

ఉత్తరపోషనం సమర్పయామి॥
పూజా ఫల తాంబులం సమర్పయామి॥
శ్రీ సాయినాథాయనమః। శ్రీ ఫలం సమర్పయామి॥
శ్రీ సాయినాథాయనమః । సువర్ణముద్రదక్షిణాం సమర్పయామి॥

## ఆరతి

జై జయాజీ మహేంజ్
జయజయ సద్గురు బాబాసాయి పరబ్రహ్మ అవతార్।
తూయా జగతాచే రాయి। సాయి సాయి వదతావాచే అఘౌఘ జాయ విలయ।
దావి ప్రభావ ఐసా, మజలా హే సద్గురురాయా।
నాహీశక్తి మజలా, కీవంపితవ గుణవాణాయా।
నాహీశక్తి మజలా, కీవంపితవ గుణవాణాయా।
భావధరోని ఆలో మీ తుజాసాయి॥ జయజయాజీ॥

**తాత్పర్యము-**

పరబ్రహ్మ అవతారుడైన సద్గురు సాయిబాబా। జయము జయము। జగత్తున సాయి సాయి ఉచ్చరించిన పాపములన్నియు సమసిపోవును. సద్గురు రాయా అట్టి నీ ప్రభావను నాపై ప్రసరింపచేయుము. నీ గుణాలను గ్రహించు శక్తి నాకు లేదు. సదుద్దేశములతో నీ పాదముల శరణు జొచ్చితిని. నీకు జయము జయము.

## కర్పూర నీరాజనం

1. కర్పూర గౌరవం కరుణావతారం
సంసారతారం భుజగేంద్రహారం
సదావసంతం హృదయారవిందే
భవం భవాని సహితం నమామి॥

2. పందాల మాలాం కులితాలకాయై
కపాల మాల శశిశేఖరాయ॥
దివ్యంబరాయై చ దిగంబరాయ॥
నమశ్శివాయైచ నమశ్శివాయ॥
(కర్పూర దీపం దర్శయామి)

శ్రీ సాయినాథాయనమః- మంత్రపుష్పాంజలిం సమర్పయామి॥
యానికాని చ పాపాని జన్మాంతర కృతాని చ॥
తాని తాని వినశ్యంతి ప్రదక్షిణపదే పదే॥
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః॥
త్రాహిమాం కృపయాదేవ శరణా గతవత్సల॥
అన్యథా శరణం నాస్తి త్వమేవశరణం మమ॥
తస్మాత్ కారుణ్య భావేన రక్షరక్ష పరమేశ్వర॥
ఆత్మ ప్రదక్షిణ నమస్కారామ్ సమర్పయామి॥
యస్యస్మృత్వాచ నమోక్త్యా తపఃపూజా క్రియాదిషు॥
న్యూనం సంపూర్ణతాంయాతి సద్యోవందే తమచ్యుతమ్॥
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్ధనం॥
యత్కృతంతు మయాదేవ పరిపూర్ణం తదస్తుమే॥
అనేన షోడశోపచార పూజనేన సాయినాథ సద్గురుః ప్రియతాప్

**సద్గురు చరణార విందార్పణమస్తు**

# రెండవ భాగము

## మధ్యాహ్న ఆరతీ (ప్రార్థనా)

సమయము (12-00 గంటలు)

(ధూప దీప నైవేద్య దర్శనానంతరము 5 వత్తులతో ఆరతీ ఇవ్వవలను)

### 1. అభంగము

ఘేఉనియా పంచారతీ । కరూ బాబాంచే ఆరతీ ।
సాయిసీ ఆరతీ కరూ బాబాంచే ఆరతీ ।

ఉఠా ఉఠా హో, బాంధవ । ఓవాళు హరమాధవ ।
సాయిరామాధవ । ఓవాళు హరమాధవ ।

కరూనియా స్థిర మన । పాహు గంభీర హే ధ్యాన ।
సాయిచే హే ధ్యాన । పాహూ గంభీర హే ధ్యాన ।

కృష్ణనాథ దత్తసాయీ । జడోచిత్త తుఝే పాయీ ।
చిత్త బాబా పాయీ । జడో చిత్త తుఝేపాయీ ।

### 2.ఆరతీ

ఆరతీ అయీబాబా । సౌఖ్యదాతా రా జీవా । చరణ రజాతలే ।
ధ్యావా దాసా విసావా । భక్తా విసావా ॥ఆ॥
జాళునియా అనంగ । స్వస్వరుపి రాహే దంగ ।
ముముక్షూ జనా దావీ । నిజ డోళా శ్రీరంగ ॥డోళా॥ఆ॥ 1

జయామనీ జైసా భావ । తయా తైసా అనుభవ ।
దావిసీ దయా గణ । ఐసీ తుఝీహి మావ ॥తుఝీ॥ఆ॥ 2

తుమచే నామ ధ్యాతా । హరే సంస్కృతి వ్యథా ।
అగద తవకరణీ । మార్గ దావిసి అనాథా ॥దావి॥ఆ॥ 3

కలియుగీ అవతార । సగుణ పరబ్రహ్మ సాచార ।
అవతీర్ణ ఝూలాసే । స్వామీ దత్త దిగంబర ॥దత్త॥ఆ॥ 4

ఆఠ దివసా గురూవారీ । భక్త కరితీ వారీ ।
ప్రభుపాద పాహావయా । భవభయ నివారీ ॥భవ॥ఆ॥ 5

మాఝే నిజద్రవ్య ఠేవా । తవచరణ రజసేవా ।
మాగణే హేచి ఆతా । తుహ్మా దేవాధిదేవా ॥దేవా॥ఆ॥ 6

ఇచ్ఛిత దీనచాతక  నిరమల తోయ నిజ సుఖ ।
పాజవే మాధవాయా । సంభాళ నిజఆపులీ భాక ॥ఆపు॥ఆ॥7

**తాత్పర్యము-**

1. ఓ సాయిబాబా! నీకు ఆరతి చేయుదుము. నీవు సకల ప్రాణులకు సౌఖ్యదాతవు. ఈ దాసుని నీ పాదధూళియందు విశ్రమింపచేయుము. కామమును దహింపచేసి శ్రీ రంగా ! ముముక్షుజనులకు స్వదృష్టిని చూపుము.
2. ఎవరి భావము యే విధముగా నుండునో వారి అనుభవము ఆ విధముగా నుండును. ఓ దయామయా! నీవు వారి భావము ననుసరించి నీమాయను చూపుదువు.
3. నీ నామ ధ్యానమే 'సంసారవ్యథను' హరింపచేయును. నీ కృత్యము అమోఘము. అనాథలకు సన్మార్గము చూపెదవు.
4. కలియుగములో సగుణబ్రహ్మ స్వరూపుడవై దత్తదిగంబర అవతారమును ధరించి వెలసితివి.
5. ప్రతి గురువారము భక్తులు నీ పాదదర్శనార్థమై వచ్చెదరు. నీవు వారి సంసారబంధాలను తొలగించెదవు.
6. నా సర్వస్వమును నీ చరణ సేవకై వినియోగమగునట్లు చేయుమనియే మా ప్రార్థన.ఓ దేవ దేవ!
7. చాతక పక్షి నిర్మలమైన ఉదకమును కోరును. నీ స్వరూపజలములను తాగించి మమ్ము కాపాడుము. మా మొర ఆలకింపుము.

## 2. ఆరతీ

జయదేవ జయదేవ దత్తా అవధుతా । సాయి అవధుతా,
జోడుని కర తవ చరణీ ఠేవితో మాథా జయదేవ జయదేవ ।

అవతరసీ తూ యేతా ధర్మఅంగ తే గ్లాని ।
నాస్తికానాహీ తులా విసీ నిజభజనీ ।
దావిసీ నానా లిలా అసంఖ్య రూపాని ।
హరిసి దీనాంచే తూ సంకట దీనరజనీ ॥జయ॥1

యవన స్వరూపి ఏకా దర్శన త్వా దీదలే ।
సంశయ నిరసునియా తద్వైతా ఘాలవిలే ।
గోపీచందా మందత్వాంచీ ఉద్ధరిలే ।
మోమీన వంశీ జన్మ నిలోకాతారియలే ॥జయ॥2

భేదనతత్వీ హిందు యవనాంచ్యా కాహీ ।
దావాయాసి ఝాలా పునరపీ నరదేహీ ।
పాహసి ప్రేమానేన్ తూ హిందు । యవనాహీ ।
దావిసి ఆత్మత్వానే వ్యాపక హా సాయి ॥జయ॥3

దేవా సాయినాథా త్వత్పదనత్వావే ।
పరమాయా । మోహిత జనమోచన జనీ వ్హావే ।
త్వత్కృపయా సకలాంచే సంకట నిరసావే ।
దేశీల తరి దే త్వద్యశకృష్ణానే గావే ॥జయ॥4

**తాత్పర్యము-**

1. జయము జయము దేవా! ఓ దత్తా అవధూతా! సాయి అవధూతా! హస్తములు జోడించి నీ చరణ కమలములపై శిరమునుంచెదను ఓజయము జయము! ధర్మము నశించినపుడు నీవు అవతరించుతావు. నాస్తికులను నీ నామామృతముతో రమింపచేసెదవు. అసంఖ్యాకమైన రూపములతో నీ లీలలు చూపెదవు. దీనుల ఆపదలను అహోరాత్రములు నశింపచేసెదవు.

2. నీవు సంశయమును వదలి ద్వైతభావమును విడనాడి యద్వైన స్వరూపమున దర్శనము ఇచ్చితివి. మూఢుల నుద్ధరించితివి. మోయిన్ వంశములో జన్మించి లోకులను తరింపచేసితివి.

3. నీవు మానవ జన్మము ధరించి కులమత భేదములను రూపుమాపి అందరు సమానము అని చాటితివి. హిందు ముసల్మానులను ప్రేమతో చూసెదవు. జయము సాయి! వ్యాపకత్వమును ఆత్మత్వములో చూసెదవు.

4. ఓ సాయి బాబా ! పాదకమలములకు నమస్కరించెదను.నీ మాయలో నున్న జనులకు ముక్తి పొందింపచేయుము. నీ కృపచేత సర్వజనుల ఆపదలను తొలగించి రక్షించుము.ఓ దేవా! నీ యశోగానము చేయుటకు శక్తి ప్రసాదించుము.

శిరిడీ మాఝే పండరిపూర । సాయిబాబా రమావర
బాబా రమావర । సాయి బాబా రమావర ॥ 1

శుద్ధ భక్తి చంద్రభాగా । భావ పుండలీక జాగా
పుండలీక జాగా భావ పుండలీక జాగా ॥ 2

యాహో యాహో అవఘే జన । కరా బాబాంశీ వందన ॥
సాయిసి వందన । కరా బాబాసి వందన ॥ 3

గణు మ్హణే బాబా సాయి । ధావా పావా మాఝే ఆఈ ।
పావా మాఝే ఆఈ । ధావా పావా మాఝే ఆఈ ॥ 4

**తాత్పర్యము-**

1. శిరడి గ్రామము నాకు పండరి క్షేత్రము వంటిది. సాయి బాబాయే నాకు రమానాథుడు.
2. నా పరమపవిత్రమైన భక్తియే చంద్రభాగ, పుండరీకుడు నా భావనామయ రూపుడు.
3. రండి రండి సకల భక్తజనులారా! సాయి బాబాకు వందనములు సమర్పించుడు.
4. 'సాయి బాబా! పరుగెత్తుకుంటు రా తండ్రి అని గణు ప్రార్థిస్తున్నాడు.

## 4. నమకము

(కర్పూరము వెలిగించ వలెను)

ఘాలీన లోటాంగణ, వందిన చరణ, డోళ్యానీ పాహీన రూప తుఝే ।
ప్రేమే ఆలింగన, ఆనందే పూజిన, భావే ఓవాళిన హ్మణే నామా ॥ 1

త్వమేవ మాతాచ, పితా త్వమేవ, త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ,
త్వమేవ విద్యా ద్రవిణమ్ త్వమేవ, త్వమేవ సర్వమ్ మమ దేవదేవ ॥ 2

కాయేణ వాచా, మనసేంద్రియైర్వా, బుధ్యాత్మనా వా ప్రకృతి స్వభావాత ।
కరోమి యద్యత్స కలమ పరస్మై । నారాయణా యేతి సమర్పయామి ॥3

అచ్యుతమ్ కేశవమ రామ నారాయణమ్ । కృష్ణదామోధరమ వాసుదేవమ హిరం ।
శ్రీధరం మాధవం గోపికా వల్లభమ, జానకీ నాయకమ రామచంద్రమ్ బజే ॥ 4

**తాత్పర్యము -**

1. నీ పాదకములకు సాష్టాంగ నమస్కారములు చేసెదము. నేత్రములతో నీ రూపమును చూసెదము. ప్రేమతో నిన్నాలింగనము చేసికొందుము. ఆనందముతో పూజింతుము. భక్తి భావముతో స్తుతింతుము. అని నామదేవుడు అన్నాడు.
2. నీవే తల్లివి, నీవే తండ్రివి, బంధువు, మిత్రుడు, విద్య, ధనమును నీవే.దేవ దేవ! నీవే నా సర్వస్వము.
3. శరీరముచేత, వాక్కుచేత, ఇంద్రియములచేత, బుద్ధిచేత లేక ఆత్మచేత లేదా ప్రకృతి యొక్క స్వభావమువలన యేయే సకల కర్మములను చేయుచున్నానో దానిని పరబ్రహ్మస్వరుపుడైన నారాయణుని కొరకని సమర్పించుచున్నాను.
4. అన్ని పేర్లతో నిన్ను భజించుచున్నాను.

## 5. నామస్మరణము

హరే రామ, హరే రామ, రామ రామ హరే హరే ।
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హర హరే ।గురుదేవ దత్త।

## 6. మంత్రపుష్పము

హరి ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవా స్తాని ధర్మా ణి
ప్రథమాన్యాసన్। తేహనాకం మహిమానస్సచంత
యత్రపూర్వే సాధ్యాస్సంతి దేవాః।
ఓమ్ రాజాధిరాజాయ ప్రసహ్యసాంహినే
నమోవయంనా శ్రవణాయ కుర్మహే
సమేకామాన్ కామకామాయ మహ్యాం
కామేశ్వరోవై శ్రవణో దధాతు
కుబేరాయవైశ్రవణాయ మహారాజాయనమః
ఓం స్వస్తి సామ్రాజ్యం భోజ్యం
సారాజ్యం వైరాజ్యం పారమేష్ఠ్యం రాజ్యం
మహారాజ్య మాధిపత్యం మయం సమంతపర్యా
ఈశ్యా సార్వభౌమః స్సార్వాయుష అన్
తాదాపదార్ధాత్ పృథివ్యై సముద్ర పర్యందాయా
ఏకరాళ్ళితి తదప్యేష శ్లోకో భిగితో మరుత-
పరివేష్టారో మరుత్తస్యావసన్ గృహే।
అవిక్షితస్య కామప్రేర్ విశ్వేదేవాః సభాసకద ఇతి॥

**శ్రీ నారాయణ వాసుదేవ సచ్చిదానంద సద్గురు**
**సాయినాథ్ మహారాజ్‌కీ జై**

## 7. నమస్కారాష్టకము

అనంతా తులా తే కసే రే స్తవావే ।
అనంతా తులా తే కసే రే నమావే ।
అనంతా ముఖాచ్యా శిణేశేష గాథా ।
నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా ॥ 1

స్మరావే మనీ త్వత్పదా నిత్యభావే ॥
ఉరావే తరీ భక్తిసాఠీ స్వభావే ।
తరావే జగా తారునీ మాయితాతా ।
నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా ॥ 2

వసే జో సదా దావయా సంతలీలా ।
దిసే అజ్ఞలోకాపరీ జో జనాలా ।
పరీ అంతరీ జ్ఞాన కైవల్యదాతా ।
నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా ॥ 3

భరాలా దలా జన్మ హా మానవాచా ।
నరా సార్థకా సాధనీ భూతసాచా ।
ధరూ సాయి ప్రేమ గళాయా అహంతా ।
నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా ॥ 4

ధరావే కరీ సాన అల్పజ్ఞబాలా ।
కరావే అహ్మాధన్యా చుంబోని గాలా ।
ముఖీ గాల ప్రేమే కరాగ్రస అతా ।
నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా ॥ 5

సురాదీక జ్యాంచ్యాపదా వందితాతీ ।
శుకాదిక జాతే సమానత్వ దేతీ ।
ప్రయాగాది తీర్థేపదీ నమ్ర హోతా ।
నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా ॥ 6

తుఝ్యా జ్యా పదా పాహతా గోపబాళీ ।
సదా రంగలీ చిత్స్వరూపీ మిళాలీ ।
కరి రాసక్రీడా సవే కృష్ణనాథా ।
నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా ॥ 7

తులా మాగతో మాగణే ఏక ధ్యావే ।
కరా జోడితో దీన అత్యంత భావే ।
భవి మోహినీ రాజ హాతారీ అతా ।
నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా ॥ 8

**తాత్పర్యము–**

1. ఓ అనంతా! నిన్నెట్లు స్తుతించవలెను? నీకెట్లు నమస్కరించవలెను? నిన్ను స్తుతించుటకు శేషునికే ముఖములు చాలలేదు. ఓ సాయి నాథా! నీకు సాష్టాంగ ప్రణామములు అర్పించుచున్నాము.

2. జనులు ఎల్లప్పుడు నీ పాదములను స్మరింతురు. భక్తిభావమనే కీర్తి స్వరూప స్వభావము స్థిరముగా ఉంచుము. జగములోని మాయ మోహములను తరింపచేసి మమ్ముద్ధరించుము.

3. ఈ సంతతిని సంరక్షించుటకే నివసించినావు. లోకులకు అజ్ఞానునిగా కనపడుతావు. కాని అంతర్యములో మాత్రము సాక్షాత్ మోక్షప్రదాతవే.

4. ఈ మానవ జన్మ ధరించి నరులకు సార్థకుడవై సాధన భూతుడవైనావు. అహంకారమును నిరసించి సాయి నాథుని ప్రేమింతుము. నీకు నమస్కారము.

5. ఈ అల్ప బాలుని ఓ చేతితో పట్టుకొనుము. చిన్న పాపల వలెనున్న మమ్ము ముద్దిడుకొని ధన్యులను చేయుము. ప్రేమతో మా నోటిలో ఓ గ్రాసము వేయుము. నీకు నమస్కారము.

6. సురలు యే సాయి నాథుని పాదములను నమస్కరింతిరో శుకాదులెవ్వనిని తమ సమానముగ నెంచుదురో, ప్రయాగాది తీర్థములు ఎవ్వని పాదములంపై వాలునో అట్టి వానికి నమస్కారము.

7. నీ పాదపద్మములను చూచి గోపబాలకులు ఎల్లప్పుడు నీ

చిత్స్వరూపములో రమించినారో, రాసక్రీడ సల్పినారో అట్టి నీకు నమస్కారము.

8. నిన్ను చేతులు జోడించి అత్యంత దీనభావముతో ఈ మాయా మోహితమైన సంసార సముద్రమును దాటించుమని అడుగుచున్నాను. ప్రసాదించుము, శ్రీ సాయినాథా!

## 8 ప్రార్థన

ఐ సా యేఈబా । సాయి దిగంబరా ।
అక్షయరూప అవతారా । సర్వహీ వ్యాపక తూ ।
శృతీ సారా అనుసయా త్రికుమారా । మహారాజే ఈ బా ।
కాశీస్నానజప ప్రతిదివశీ । కోల్హాపూర భిక్షేసీ ।
నిర్మల నదీ తుంగా, జలప్రాశీ । నిద్రా మహురదేశీ ॥ఐ॥ 1

ఝోళీలోంబతసే వామకరీ । త్రిశూల ఢమరు ధారీ ।
భక్తావరద సదా సుఖకారీ దేశీల ముక్తిచారీ ॥ఐ॥ 2

పాయీ పాదుకా జపమాలా । కమండలు మృగఛాల ।
ధారణ కరిశీబా । నాగజటా ముగుట శోభతో మాథా ॥ఐ॥ 3

తత్పర తుఝుయా జే ధ్యానీ । అక్షయ త్యాంచే సదనీ ।
లక్ష్మీ వాస కరీ దీనరజనీ । రక్షిసి సంకట వారుని ॥ఐ॥ 4

యా పరి ధ్యాన తురేఝ గురురాయా । దృశ్య కరి నయనాయా ।
పూర్ణానంద సుఖేహీ కాయా । లావిసి హరిగుణ గాయా ।
ఐసా యే ఈ బా । సాయి దిగంబరా ॥ ..... మహారాజే ఈ బా ॥ఐ॥5

**తాత్పర్యము–**

1. ఓ సాయి దిగంబరా! ఇటు రమ్ము నీవు అఖండస్వరూపము కల్గిన సర్వవ్యాపివి. వేదవిదుడవు. అనసూయాత్రి పుత్రుడవు. నీవు ప్రతి దినము కాశిలో స్నానము, కొల్హాపురములో భిక్షము, తుంగ భద్రలో నీరు త్రాగి మహోర క్షేత్రములో నిద్రించెదవు. ఓ సాయి దిగంబరా ఇటు రమ్ము.

2. త్రిశూల ఢమరుకములను ధరించినవాడవు. ఎడమచేతిలో జోలె ధరించువాడవు. ముక్తి ప్రదాతవు. ఓ సాయి దిగంబరా ఇటు రమ్ము.

3. పాదములలో పాదుకలు, చేతులలో దండమాలా కమండలము, మృగచర్మము ధరించువాడవు. జడలో నాగరాజు ప్రకాశించుచున్నాడు. ఓ సాయి దిగంబరా ఇటు రమ్ము.

4. నీ ధ్యానములో నిమగ్నులైన వారి గృహములలో నీవు ఎల్లప్పుడు నివసించెదవు. వారికి సంపద కలుగును. ఆపదలను తొలగించి వారిని రక్షించెదను.

5. స్వామి నీ ధ్యానమును ,రూపమును ఎల్లప్పుడు నా నయనములలో ఉంచుము. హరిగుణగానముతో ఈ శరీరమునుపూర్ణానందము కావించుము.

## 9 శ్రీ సాయినాథ మహిమ్న స్తోత్రము

సదాసత్స్వరూపం చిదానందకందం
జగత్సంభవస్థాన సంహార హేతుమ్।
స్వభక్తేచ్ఛయా మానుషం దర్శయంతం,
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్॥ 1

భవధ్వాంత విధ్వంస మార్గండ మీడ్యం
మనోవాగతీతం మునిర్ధ్యాన గమ్యమ్
జగద్వ్యాపతం నిర్మలం నిర్గుణం ద్వాం ॥నమామి॥ 2

భవాంభోధి మగ్నార్థితానాం జనానాం
స్వపాదాశ్రితానాం స్వభక్తిప్రియాణామ్
సముద్ధారణార్థం కలౌ సంభవంతం ॥నమామి॥ 3

సదానింబవృక్షస్య మూలాధి వాసాత్
సుధాస్రావిణం తిక్తమప్య ప్రియంతమ్
తరుం కల్పవృక్షాధికం సాధయంతం ॥నమామి॥ 4

సదాకల్పవృక్షస్య తస్యాధిమూలే
వద్భావ బుద్ధ్యా సపర్యాది సేవామ్
నృణాంకుర్వతాం భుక్తిముక్తిప్రదంతం ॥నమామి॥ 5

అనేకాశృతా తర్క్య లీలా విలాసై-
సమావిష్కృతేశాన భాస్వత్ప్రభావమ్
అహంభావహీనం ప్రసన్నాత్మభావం ॥నమామి॥ 6

సతాం విశ్రమారామ మేవాభిరామం
సదాసజ్జనై: సంస్తుతం సన్నమద్భి:
జనామోదదం భక్త భద్రప్రదంతం ॥నమామి॥ 7

అజన్మాద్యమేతం పరబ్రహ్మసాక్షాత్
స్వయం సంభవం రామమేవాతీరణమ్
భవద్దర్శనాత్సంపునీత: ప్రభోహం ॥నమామి॥ 8

శ్రీ సాయీశకృపానిధే ఖిలనృణాం సిర్వార్థసిద్ధి ప్రద
యుష్మత్పాదరజ: ప్రభావమతులం ధాతాపి వక్తాక్షమ:
సద్భక్త్యా శరణం కృతాంజలిపుట: సంప్రాప్తితోస్మి ప్రభో
శ్రీమత్సాయి పరేశ పాదకమలా న్నాన్యచ్ఛరణ్యం మమ॥ 9

సాయి రూపధర రాఘవోత్తమం,
భక్తకామ విబుధద్రుమం ప్రభుమ్
మాయయోపహత చిత్తశుద్ధయే
చింతయామ్యహ మహర్నిశం ముదా॥ 10

శరత్సుధాంశు ప్రతిమ ప్రకాశం,
కృపాతపత్రం తవసాయినాథ
త్వదీయ పాదాబ్జ సమాశ్రితానాం
స్వచ్ఛాయయా తాపమపాకరోతు॥ 11

ఉపాసనా దైవత సాయినాథ, స్తవైర్మయోపాసనినా స్తుతస్త్వమ్
రమేన్మనోమే తవపాదయుగ్మే
భృంగో యథాబ్జే మకరంద లుబ్ధ: 12

అనేక జన్మార్జిత పాపసంక్షయో
భవేద్భవత్పాద సరోజ దర్శనాత్
క్షమస్వ సర్వానపరాధ పుంజకాన్
ప్రసీద సాయీశ గురోదయానిధే॥ 13

శ్రీసాయినాథ చరణామృత పూర్ణచిత్తా
స్తత్పాద సేవనరతా స్సతతం చ భక్త్యా
సంసార జన్యదురితౌఘ వినిర్గతాస్తే
కైవల్యధామ పరమం సమవాప్నువంతి॥ 14

స్తోత్రమే త్పఠేద్భక్త్యా యోనర స్తన్మనా:సదా
సద్గురో: సాయినాథస్య కృపాపాత్రం భవేద్ధ్రువమ్ ॥ 15

**తాత్పర్యము-**

1. ఎల్లప్పుడు సత్స్వరూపుడవై, ఆనందదాయకుడవై, జగమునకుత్పత్తి స్థితిలయకర్తవై భక్తులకొరకు మానుష స్వరూపమమును ధరించు, ఈశ్వరుడగు సాయినాథునికి నమస్కారము.
2. సంసారమనే చీకటిని పాగొట్టు సూర్యుడు, మనస్సునకు, వచనమునకు అతీతుడగు , మునులకు ధ్యానగమ్యుడగు, జగత్తునందు వ్యాపించువాడగు, నిర్మలుడగు, నిర్గుణుడగు నీకు నమస్కరించెదము.
3. సంసార సాగరములో మునిగిన ఆర్తజనులను నీ పాదసేవకులను ప్రియమైన భక్తులను సముద్ధరించుటకై కలియుగమందువతరించిన నీకు నమస్కరించెదము.
4. ఎల్లప్పుడు వేపచెట్టుక్రింద ఉండుటవలన ఆ చెట్టిలోని చేదును తొలగించి అమృతమును స్రవింపచేయు కల్పవృక్షముగ తయారయుచేయు నీకు నమస్కారము.

5. ఎల్లవేళల ఆ కల్పవృక్షము క్రిందనుండి ఆత్మబుద్ధితో నరులందరిని పూజించువారికి భక్తి ముక్తి ఇచ్చు నీకు నమస్కారము.

6. అనేక లీలావిలాసములచే నావిష్కరించిన ఈశాన్య సూర్యప్రకాశముగల నీవు అహంభావరహితుడవు. ప్రసన్నమైనస్వభావుడవు అట్టి నీకు నమస్కారము.

7. సత్పురుషులకు విశ్రాంతి స్థానరూపుడవైన, సదా సాధువులచే స్తుతింపబడువాడగు జనాహ్లాదుడవైన భక్తకళ్యాణప్రదుడవైన నీకు నమస్కారము.

8. జన్మాదిరహితుడవైన సాక్షాత్పరబ్రహ్మ స్వరూపుడవైన, రామునిగా అవతరించిన నీదర్శనమువలన పునీతుడైన నేను నీకు నమస్కరించుచున్నాను.

9. ఓ సాయీశా! కృపాసాగరా! అఖిలమానవకోటికి సర్వార్థసిద్ధిదాయకా! సాటిలేని మీ చరణ ధూళిని బ్రహ్మదేవుడు కూడా స్తుతింప అనర్హుడు. సద్భక్తితో చేతులు జోడించి నిన్ను శరణు పొందితినో ప్రభూ.

10. సాయిరూపమును ధరించిన రాఘవోత్తముని భక్త కార్యకల్పద్రుమమును,ప్రభువును మాయచే వ్యాకులమైన చిత్తశుద్ధికొరకు రేయింబవళ్ళు ధ్యానింతును.

11. శరచ్చంద్రకిరణము వలె ప్రకాశించు దయాసాగరుడగు సాయినాథా! నీ పాదకమలను ఆశ్రయించిన వారికి ఆశ్రయము నొసంగి వారి తాపము నపహరించుము.

12. ఉపాసనాదైవమగు ఓ సాయినాథా! ఉపాసకుడైన నాతో నీవు స్తుతింపబడుచున్నావు. మకరందలబ్ధమైన తుమ్మెద కమలములందు రమించునట్లు నీ పాదయుగ్మముపై నా మనస్సు రమించుగాక.

13. నీ చరణకమలముల దర్శనముచే అనేక జన్మలందు చేసిన పాపకర్మలు నశించును. దయానిధీ! నాఅపరాధములన్నింటిని క్షమించి ప్రసన్నుడవగుము.

14. ఎవరైతే శ్రీ సాయినాథ చరణమునందు పవిత్రమైన చిత్తము కలవారో సదా భక్తి చేత తత్పాదసేవ నిరతిలో వారు సంసార నివారణులై పరమ పదిని పొందుదురు.

15. ఏ నరుడు తన్మయత్వము పొంది ఈ స్తోత్రమును భక్తిచేత పఠించునో వాడు సద్గురు సాయినాథుని కృపాపాత్రుడగును.

## 9 ప్రార్థన

కర చరణ కృతమ వాక్కాయజం కర్మజం వా ।

శ్రవణం నయనజం వా మానసం వాపరాధం ॥

విదీతం విధితం వా సర్వ మేతత్ క్షమస్వ ।

జయ జయ కరుణాబ్దే శ్రీ ప్రభో సాయినాథ ॥

**శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ కీ జై ।**

**తాత్పర్యము-**

జ్ఞానేంద్రియ కర్మఇంద్రియములతో మనో వాక్కులతో తెలిసి తెలియక చేసిన పనులన్నింటిని ఓ సాయిప్రభూ! క్షమించుము.

**మధ్యాహ్న ఆరతి కార్యక్రమము సమాప్తము.**

# మూడవ భాగము

**ధూపారతి: సూర్యాస్తమయము(సంధ్యాకాలమున) చేయు ఆరతి (ప్రార్థన)**

(ధూపదీప నైవేద్య దర్శనానంతరం ఒక వత్తి(దీపము) తో ఆరతి ఇవ్వవలెను.

1. ఆరతి సాయిబాబా
2. శిరడీ మాఝే పండరిపుర
3. నమనము(ఘాలిన లోటాంగణ)
4. నమస్కారష్టకము(అనంతా తులాతె)
5. ప్రార్థన (ఐ సాయిబా)
6. మహిమ్న స్తోత్రము (సదాత్స్వరూపం)
7. రుసోమము
8. మంత్రపుష్పము(హరి- ఓం యజ్ఞే)
9. ప్రార్థన: కరచరణకృతం

## శ్రీగురుప్రసాదయాచనా దశకము

రూసో మమ ప్రియంబికా, మజవరీ పితాహీ రుసో ।
రుసో మమ ప్రియాంగణా, ప్రియసుతాత్మజా హీ రుసో ।
రుసో భగినీ బంధుహీ । ససుర సాసుబాయీ రుసో ।
న దత్తగురూ సాయిమా, మజవరి కధీహీ రుసో ॥ 1

రుసో న సునబాయి త్యా, మజ నా భ్రాతృజాయా రుసో ।
రుసో న ప్రియ సోయరే, ప్రియసగే నజ్ఞాతీ రుసో ।

రుసో సుహృద నా సఖా సజన నాప్తబంధు రుసో ।
పరి నా గురూ సాయిమా మజవరీ కధీహీ రుసో ॥ 2

రుసో నా అబలాములే, తరూణ వృద్ధహీ నా రుసో ।
రుసో నా గురూ దాకుటే, మజనా థోరసానే రుసో ।
రుసో నా భలలే బురే, సుజన సాధూహీనా రుసో ।
పరి నా గురూ సాయిమా, మజవరీ కధీహీ రుసో ॥ 3

రుసో చతురతత్త్వవిత్ వివిధ ప్రాజ్ఞ జ్ఞానీ రుసో,
రుసో హీ విదుషీ స్త్రియా, కుశల పండితాహీ రుసో ।
రుసో మహిపతీ యతి భజక తాపసీహీ రుసో।
న దత్తగురు సాయిమా, మజవరీ కధీహీ రుసో ॥ 4

రుసో కవి ఋషీముని, అనఘసిద్ధయోగీ రుసో ।
రుసో హీ గృహదేవతా నీ కులగ్రామదేవీ రుసో ।
రుసో కలపిశ్చాచ్ఛి, మలిన డాకీణీహీ రుసో ।
న దత్తగురూ సాయిమా, మజవరి కధీహీ రుసో ॥ 5

రుసో మృగ, ఖగ, కృమీ, అఖిల జీవ-జంతూ రుసో ।
రుసో వీటపప్రస్తరా, అచల ఆపగాబ్ధి రుసో ।
రుసో కపవనఘ్నివార్, అవని పంచతత్వే రుసో ।
న దత్తగురు సాయిమా మజవరి కధీహీ రుసో ॥ 6
రుసో విమల కిన్నేరా, అమల యక్షిణీహీ రుసో ।
రుసో శశీఖగాదీహీ, గగనీ తారకాహీ రుసో ।
రుసో అమర రాజహీ అదయ ధర్మరాజాహీ రుసో ॥
న దత్తగురు సాయిమా మజవరి కధీహీ రుసో ॥ 7

రుసో మన సరస్వతీ చపల చిత్తతేహీ రుసో ।
రుసో వపుదిశాఖిలా, కఠన కాలతోహీ రుసో ।
రుసో సకల విశ్వహీ మహీ తూ బ్రహ్మగోళ రుసో ।
న దత్తగురు సాయిమా మజవరి కధీహీ రుసో ॥ 8

విమోద హ్మణోని అసో, మజ నా మత్సరాహీ జసో ।
పదాభిరుచీ ఉబ్జనో, ఆనస కర్ధమీనా ఫసో ।
న దుర్గ్రదుతీచా ధసో, అశివ భావ మాగే కసో ॥
ప్రపంచీ మన హే రుసో, దృఢ విరకీ చిత్తీ రసో ॥ 9

కుణాచేహీ ఘృణా నసో, నచస్పృహా కశాచీ అసో ।
సదౌ హృదయా వసో, మనసీ ధ్యాని సాయి వసో॥
పదీ ప్రణయ వో రసో, నిఖిల దృశ్య బాబా దిసో ।
న దత్తగురు సాయిమా, ఉపర్యాచనేలా రుసో ॥ 10

**తాత్పర్యము-**

1. నాపై తల్లి, తండ్రి, భార్యా, కొడుకులు, బిడ్డలు, అక్కలు, చెల్లెలు, బంధువులు మరియు అత్తమామలు అలిగినను నేను ఓర్చుకొనెదను కాని సాయినాథ దత్తగురు! నీవు మాత్రము అలుగకు.

2. నా గురించి [illegible]లు,వదిన,ప్రియాబంధువులు,సఖులు,మిత్రులు మరియు ఆప్తులు వీరెవరును ఆలోచించకపోయినను,సరే నీవు మాత్రము నాపై అలుగకుము.

3. స్త్రీలు, బాలకులు, తరుణులు,వృద్ధులు,పిన్నలు,మంచివారు చెడువారు, సజ్జనులు మరియు సాధువులు ఎవరును నా గురించి ఆదకపోయినను నీవు మాత్రము అలుగకుము

4. చతురులైన తత్త్వవేత్తలు(వేదాంతులు), పండితులు, బుద్ధిమంతులు, జ్ఞానులు,విదుషీమణులు, కుశలులైన పండితులు,రాజులు, సన్యాసులు,భక్తులైన తపస్వినులు కోపగించినను నీవు మాత్రము అలుగకము సాయినాథా!

5. కవికోవిదులు, నిష్ణాపులు, సిద్ధులు,యోగులు,గృహదేవతలు, కులదేవతలు, గ్రామదేవతలు,దుష్టభూతములు, పిశాచములు, అపవిత్రమైన డాకినులు అలిగినను కన్నతల్లి వంటి సాయినాథుడా! నీవు మాత్రము అలగకుము.

6. పశువులు, పక్షులు, పురుగులు, సర్వజీవజంతువులు, వృక్షములు,

పాషాణములు, పర్వతములు, నదులు, సముద్రము, ఆకాశము, వాయువు, అగ్ని,నీరు,భూమి(పంచభూతములు) అలిగినను నీవు మాత్రము అలుగకుము.

7. ఉద్ధులైన యక్షులు, కిన్నరులు, చంద్రసూర్యులు, నవగ్రహాలు, తారలు, దేవేంద్రుడు, ధర్మరాజు నాపై అలిగినా సరే నీవు మాత్రము కోపగించకుము.

8. నేను మూర్ఖుడనని నవ్వినను, మత్సరమను సర్పము కాటువేసినను గురు పాదముల యందలి రుచి నాకు ఎల్లప్పుడుండుగాక. జన్మరూపమగు బురదలో నేను చిక్కగపోవుగాక, ధైర్య రూపమగు కోట భేధించకుండా యుండుగాక, అకల్యాణమగు కల్పనలు కలుగకుండా యుండుగాక.ప్రపంచమందు మనస్సు లగ్నము గాక దృఢమైన విరక్తి చిత్తమందు నాటుగాక.

10. ఎవరియందు ద్వేషముండక, దేనియందు కోరిక ఉండక ఎల్లప్పుడు సాయిబాబా హృదయమందు ధ్యానము చేయబడుగాక! గురుపాదములయందు ప్రేమ అంకురించుగాక! జగమంతట బాబా కనుపించుగాక! దత్తగురు సాయిమాతా! పైనుడివిన భిక్షవేయుటకై అలుగకుము..

# నాలుగవ భాగము

## శేజారతీ ప్రార్థనా

(రాత్రి 10 గంటల సమయము)

ఐదు వత్తులతో

### 1 ఆరతీ

ఓవాళూ ఆరతీ మాఝ్యా సద్గురునాథా మాఝ్యా సాయినాథా ।
పాచహీ తత్వాంచా దీప లావిలా ఆతా ।
నిర్గుణాచీ స్థితీ కైసీ ఆకారా ఆలీ । బాబా ఆకారా ఆలీ ॥
సర్వాఘటీ భరూనీ ఉరలీ సాయిమాఊలీ ॥ ఓవాళూ॥ 1

రజతమ సత్వతిగే మాయా పసరవిలీ । బాబా మాయా పసరవిలీ ।
మాయేచీ హే పోటీ కైసీ మాయా ఉద్భవలీ ॥ ఓవాళూ॥ 2

సప్తసాగరీ కైసా ఖేళ మాండిలా । బాబా ఖేళ మాండిలా ।
ఖేళూనియా ఖేళ్ అవఘే విస్తార్ కేలా ॥ ఓవాళూ॥ 3

బ్రహ్మాండీచీ రచనా కైసీ దాఖవిలీ డోళా । బాబా దాఖవిలీ డోళా ॥
తుకా హ్మణే మాఝూ స్వామీ కృపాళు భోళా ॥ ఓవాళూ॥ 4

**తాత్పర్యము -**

1. ఓ సాయినాథా! సద్గురునాథా! నీకు ఆరతిని చేసెదము. పంచతత్వములనే దీపములను వెలిగించెదము. నీవు నిరాకారమునుండి సాకారముకెట్లు మారితివి? సర్వ వ్యాపివై ఇంకా మిగిలే ఉన్నావు.
2. రాజసగుణము, సాత్వికగుణము మరియు తమోగుణములచే మాయ ఉద్భవించినది. అట్టి మాయమాయ నుండి రెండవ మాయ ఎట్లుద్భవించినది.
3. సప్తసాగరమ్పైదాన ఆటలను నర్మించితిరి. ఆటలను ఆడుకొంటునే సంపూర్ణముగా విస్తరించి మహిమలను ప్రకటించుచున్నావు.
4. బ్రహ్మాండము యొక్క రచనావిస్తారమును కనులకగుపింపచేసితివి. నాసద్గురు సాయినాథుడు కృపాళువు. మరియు అమాయకుడని తుకారాం మహారాజ్ చెప్పుచున్నాడు.

## 2. ఆరతీ జ్ఞానరాయాచీ

లోపలే జ్ఞాన జగీ । హితనేణతి కోణీ ।
అవతార పాండురంగ । నామ ఠేవిలే జ్ఞానీ ॥
ఆరతీ జ్ఞానరాజా । మహాకైవల్య తేజా ।
సేవితీ సాధుసంత । మను వేధలా మాఝా ॥ 1

కనకాచే తాట కరి । ఉభ్యా గోపీకానారీ ।
నారదతుంబర హో । సామ గాయన కరీ ॥ఆఙ్గా॥ 2

ప్రగట గుహ్య బోలే । విశ్వ బ్రహ్మచీ కేలే ।
రామ జనార్దనీ । పాయీ మస్తక ఠేవిలే ॥ఆఙ్గా॥ 3

**తాత్పర్యము-**

ఈ జగమునందు జ్ఞానము నశించిపోగా ప్రతియొక్కరును ఆత్మహితమును కోల్పోయినారు. జ్ఞానులు నిన్ను పాండురంగని అవతారమని చెప్పుచున్నారు.

1. సాక్షాత్ మోక్షస్వరూపుడా! దివ్యమంగళకైవల్యతేజో విరాజమైన ఓ జ్ఞానరాజ! నీనామామృతమును పావనము కావించిన సాధువులు సజ్జనులు నిన్ను సేవించుచు నీయందు మనస్సును లీనము చేసినారు.
2. అందుగురించే జ్ఞానేశ్వరుడు నిన్ను తలచి పిలిచి తరించినాడు. గోపికాస్త్రీలు సువర్ణ పాత్రలయందు(పళ్ళెముల) పంచారతిని వెలిగించి నిలిచియున్నారు. నారద తుంబరులు నీకై సామగానము చేయుచున్నారు.
3. అగమ్యమైన బ్రహ్మరూపమును విశ్వమునకు ప్రసాదించితివి. కావున రామజనార్ధనస్వామి నీ పాదములపై మస్తకముంచెను.

## 3 ఆరతీ తుకారామాచీ

ఆరతీ తుకారామ । స్వామీ సద్గురుధామా ।
సచ్చిదానంద మూర్తీ । పాయ దాఖవీ అమ్హా ॥ధృంతు॥
రాఘవే సాగరాత । జైసే పాషాణ తారిలే ।
తైసే హేతు కోబాచే । అభంగ (ఉదకీ) రక్షిలే ॥ 1

తూ కిత తులనేసీ । బ్రహ్మా తుకాసీ ఆలే ।
మ్హణోని రామేశ్వరే చరణీ మస్తక ఠేవిలే ॥తు॥రు॥ 2

**తాత్పర్యము-**

1. తుకారామా! సద్గురు స్వరూపా! సచ్చిదానంద రూపా! స్వామీ! నీ చరణారవిందములను మాకు చూపుము.

   శ్రీరాముడు సముద్రముపై కట్టిన పాషాణములను ఎట్లు తన పాదధూళితో పవిత్రము చేసెనో అట్లే తుకారాముని అభంగగ్రంథము నీ మహిమవలనే నీళ్ళనుండి రక్షింపబడినది.

2. ఆయన మహిమలను తూచగా అతడు సాక్షాత్ బ్రహ్మస్వరూపుడని తేలినది అందువలన రామేశ్వరుడు అతని పాదములందు శిరమును వంచినాడు.

## 4 శేజారతి

జయ జయ సాయినాథా ఆతా పహుడావే మందిరీ హో ।
హాలవితో సప్రేమే తుజలా ఆరతి ఘేఉని కరి హో ॥జయ॥ధృ॥

రంజవిసీ తూ మధుర బోలుని మాయ జసీ నిజములాహో ।
భోగిసీ వ్యాధీ తుమద్యా హరునియా । నిజ సేవక దుఃఖ లాహో ।
ధావోని భక్త వ్యసన హరిసీ దర్శన దేసి త్యాలా హో ।
ఝూలా అసతీల కష్ట అతిశయ తుమచే యా దేహాలాహో॥జయ॥ 1

క్షమా శయన సుందర హీశోభా సుమన సేజ త్యావరి హో ।
ఘ్యావీ థోడీ భక్తజనాంచి పూజా అర్చకరీహో ।
ఓవాళితో పంచప్రాణ జ్యోతీ సుమతి కరి హో ।
సేవా కింకర భక్తప్రీతీ అత్తర పరిమళ వారీ హో ॥జయ॥ 2

సోడుని జాయా దుఃఖ వాటతే సాయి త్వచ్చరణాసి హో ।
ఆజ్ఞేస్తవ హో ఆశీ ప్రసాద ఘేఉని నిజ సదనాసి హో ॥
జాతో ఆతా యేఉ పునరపి త్వచ్చరణాచే పాశీ హో ।
ఉఠా వు తుజలా సాయిమావలీ నిజహిత సాధాయాసి హో॥జయ॥3

**తాత్పర్యము-**

1. జయము జయము ఓ సాయిశా! శయనించుము. ప్రేమ పూర్వకముగా అరతి తీసుకొని లాలి పాటలను పాడెదము. జయము.

తల్లి తమ పుత్రుని ఏ విధముగా మధురమైన మాటలతో రంజింపచేయునో అదే విధముగా నీవు కూడ నీమాయతో మమ్ములను రంజింపచేయుము. సేవకుల వ్యాధులను పోగొట్టి వారి దు-ఖములను తొలగించితావు.వారి ఆపదలను నిర్మూలించి సంకటములను నశింపచేసి వారికి దర్శనమిచ్చెదవు. అందుకై నీవు అలసి ఉండవచ్చును. ఇకనైనా నిశ్చింతగా నిద్రించుము స్వామీ!జయము!

2. క్షమయనే సుందరశయ్యపై సుగంధ పుష్పములు కూర్చబడినవి. భక్త జనుల పూజోపచారములను గ్రహించుము. మా పంచప్రాణములతో అరతి చేయుదుము. సుబుద్ధి యనే జ్యోతిని వెలిగించెదము. నీ కింకరుల అపరిమిత సేవాభక్తియే పరిమళమైన పన్నీరు వాటిని స్వీకరించుము.

3. ఓ సాయినాథా! నీ చరణారవిందములను వదలి పోవుటకు నాకు దు:ఖము కలుగుచున్నది.నీవు అజ్ఞ ఇచ్చిన యెడల నీ అశీర్వాదమును గైకొని మా మనస్సులను మీ చరణములపైనో ఉంచి మా నిజగృహంబులకు వెళ్లెదము మరల నిన్ను తెల్లవారగనో లేపి హితమును సాధించెదము. జయము.

## 5 శేజారతీ

అతా స్వామీ సుఖే నిద్రా కరా అవధుతా । బాబా కరా సాయినాథా ।
చిన్మయిా నిజసుఖ ధామా జావోని పహుండా ఏకాంతా ॥ధృ॥

వైరాగ్యాచ్యా కుంచా ఘేఉని చౌక ఝూడీలా । బాబా చౌక ఝూడీలా ।
తయావరి సుప్రేమాచా శిడకావ దిధలా ॥అతా॥ 1

పాయ ఘడీ ఘాతల్యా సుందర నవవిదా భక్తిబాబా నవవిదా భక్తి ।
జ్ఞానాంచ్యా సమయా లావుని ఉజళల్యా జ్యోతి ॥అతా॥ 2

భావార్థాచా మంచక హృదయాకాశీ టాంగీలా । బాబా పాశీ టాంగీలా
మనాచీ సుమనే కరోని కేలే శేజేలా ॥అతా॥ 3

ద్వైతాచే కపాట లావుని ఏకత్ర కేలే । బాబా ఏకత్ర కేలే ।
దుర్బుద్ధీచ్యా గాంఠీ సోడుని పడదే సోడిలే ॥అతా॥ 4

ఆశా తృష్ణా కల్పనేచా సోడుని గలబలా । బాబా సోడుని గలబలా ॥
దయా క్షమా శాంతి దాసీ ఉభ్యా సేవేలా ॥ఆతా॥ 5

అలక్ష్య ఉన్మని ఘేఉని నాజుక దు-శ్శాలా । బాబా నాజుక దు-శ్శాలా ।
నిరంజనా సద్గురు స్వామీ నిజవిలే శేజేలా ॥ఆతా॥ 6

**శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ మహారాజ్ కీ జై.**
**శ్రీ గురుదేవ దత్త**

**తాత్పర్యము-**

ఓ చిన్మయ స్వరూపా! స్వామీ సాయినాథా! అవధూతా! దేవదేవ! ఏకాంతమందిరమున స్వసుఖసమాధిలో శయనించుము.

1. వైరాగ్య భావముతో కూడిన కుంచెను తీసుకొని నీ శయనస్థలమున చిమ్మి శుభ్రము చేసి దానిపై కరుణారసజలమును ప్రోక్షించితివి. కావున ఇప్పుడు సుఖముగా శయనించుము.

2. ఆ సుందరమైన రత్నమంచముపై అధిరోహించుటకు వివిధ భక్తులను మెట్లుగా చేసితివి. జ్ఞానమను మాణిక్యముతో దూపమును వెలిగించితిని. ఇప్పుడు సుఖముగా నిద్రించుము.

3. భక్తి భావనయనే మంచమును హృదయాకాశములో మనస్సునే పుష్పములతో అలంకరించి పాన్పును పరచి సిద్ధము చేసితిని. ఇప్పుడు ఆనందముగా పవళించుము.

4. ద్వైతమనే కపటమును బిగించితిను.దుర్బుద్ధియనే ముడులను విప్పి తెరను వేసితిని.ఇప్పుడు శయనించుము.

5. ఆశామోహములను, కల్పనలను వదలి దయాక్షమా శాంతములనే దాసులు నీ సేవ చేయుటకై నిల్చొనియున్నారు. సుఖముగా నిద్రించుము.

6. అలక్ష్యమైన సుఖమును శాలువగా మలచి సాక్షాత్తు నిరంజన స్వరూపుడైన సద్గురు స్వామిని పానుపుపైన పవళింపచేయుదుము.ఓ సాయిశా! ఇక ఆనందముగా నిద్రించుము.

# ప్రసాదమును గైకొనుటకు

## 6 అభంగము

పాహే ప్రసాదాచీ వాట । ద్యావే ధువునియా తాట ॥ 1
శేషా ఘేఉని జాఈన । తుమచే ఝూలియా భోజన్ ॥ 2
ఝాలో ఆతా ఏక సవ్వా । తుహ్మాం ఆలునియా దేవా ॥ 3
తుకా హ్మణే ఆతా చిత్త । కరోని రాహిలో నిశ్చిత్ ॥ 4

**తాత్పర్యము-**

1. ఓ సాయి పరంధామా!మీరు మీ భోజనము సమాప్తి గావించితిరి.
2. మేము మీ భోజన శేషామృతమును స్వీకరించెదము.
3. మా పళ్ళెములను బాగా శుభ్రపరచి మీ ప్రసాదమునకై వేచియున్నాము.
4. మేమందరము మీ ధ్యానములో ముగ్ధులమై మా చంచల చిత్తములను నిశ్చలభక్తితో స్థిరము గావించితిమి.

# ప్రసాదము లభించిన తర్వాత

## 7 పదము

వాటలా ప్రసాద ఆతా విఠోని జావే ।
ఆపులా తో శ్రమ కళో యేత అసే భావే ॥ 1

ఆతా స్వామి సుఖే నిద్రా కరా గోపాళా । బాబా సాయి దయాళా

పురవే మనోరథ జాతో ఆపల స్థళా ॥ 2

తుహ్మాసి జాగవు ఆహ్మా ఆపుల్యా చాడా ।
శుభాశుభ కర్మే దోష హరావయా పీడా ॥ 3
తుకా హ్మణే దిధలే ఉచ్ఛిష్టాచే భోజన్ ।
నాహీ నివడిలే ఆహ్మాం ఆపుల్యా భిన్ ॥ 4

**తాత్పర్యము -**

1. విఠలా! నీ ప్రసాదము లభించినది. విచారించగా నీ శ్రమయంతయు మాకర్థమైనది.
2. స్వామి! గోపాలా! సుఖముగా నిద్రించుము. మా మనోరథములు సిద్ధించినవి, మేము మాస్థలములకు వెళ్ళెదము.
3. మా కష్టములను తెల్పుటకై నిన్ను లేపుదుము. శుభ-శుభదోష పీడాపరహారము గావించుకొందుము.
4. మేము నీ వద్ద ఇతర భావమునుంచక నీవు కుదా మాతో ఒకనిగా భావించి నీకుచ్ఛిష్ట భోజనమును నివేదనగావించితిమి.

## 8 అభంగము (ప్రవచము)

సాయినాథ మహారాజా! అతా కృపా కరా గురురాజా ॥ధృ॥
త్రివిధ తాప హే పాఠీ లాగలా । కాహీ న సుచే ఆజ ॥అ॥ 1
మనోవృత్తీ హోకిటిల్ ఉసళతీ । ఉతరి యాంచ్యా మాజ్ ।అ॥ 2
హరిసి జైసా దీన జనాచే । వ్యసన కసుని మాజ్ ।అ॥ 3
కృష్ణదాస తద్చరణీ రఘాలా । దీన శుజణీ జన రాజ ।అ॥ 4

**ఓం రాజాధి రాజయోగీ రాజపరబ్రహ్మా**

**శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ మహారాజ్ కీ జై ॥**

**తాత్పర్యము -**

1. ఓ గురురాజా! సాయినాథా! మాయందు దయ చూపుము.
2. ఆధ్యాత్మిక, ఆది భౌతికమైన త్రివిధ తాపములు మమ్ము వెంబడించుచున్నవియు కావున మాకు ఏమి తోచుట లేదు.
3. మనస్సులో ఎన్నియో కోరికలుత్పన్నమగుచున్నవి. వాటినన్నింటిని పూర్తిగావించుము.
4. నీవు దీనుల ఆపదలను ఎంతో శ్రద్ధతో తొలగింప చేయువాడు. కృష్ణదాసుడు లోకలజ్జలను వదిలి నీ పాదములందు శిరమునంచి సాష్టాంగ నమస్కారము కావించెను.

**శేజారతి కార్యక్రమము ముగిసెను.**

## శిరిడీ సంస్థానములో వివిధోత్సవములు

| | | |
|---|---|---|
| 1. | చైత్రశుద్ధ ప్రతిపద | గుడిపాడవా(ఉగాది) |
| 2. | చైత్ర శుద్ధ అష్టమి<br>నవమి మరియు ప్రతిపద | శ్రీరామనవమి |
| 3. | ఆషాడ శుద్ధచతుర్దశి,<br>పౌర్ణిమ మరియు ప్రతిపద | గురుపూర్ణిమ |
| 4. | అశ్వయుజ శుద్ధనవమి,<br>దశమి మరియు ఏకాదశి | పుణ్యతిథి (విజయదశమి) |
| 5. | మార్గదర్శి | దత్త జయంతి |

## శిరిడి సంస్థానములో చూడవలసిన స్థలములు

1. శ్రీ సాయిబాబా సమాధి మందిరము
2. శ్రీ సాయినాథా గురుస్థాన మందిరము
3. ద్వారకామాయి
4. చావడి
5. శ్రీ ఖండోబా మందిరము.
6. శ్రీ సాయినాథా ఆస్పత్రి
7. లెండీబాగ్

# శ్రీ గణేశ ఆరతి

(గణపతి ఉత్సవములో సంధ్యా ఆరతి సమయములో సాయిబాబా ఆరతి తరవాత పాడునది)

సుఖకర్తా: దు:ఖహర్తా వార్తా విఘ్నాచీ ।
నురవి పురవి ప్రేమ కృపాజయాచీ ।
సర్వాంగీ సుందర ఉటిశేందురాచీ ।
కంఠి ఝుళకే మాళ ముక్తాఫళాచీ ॥
జయ దేవ జయ దేవ జయ మంగల మూర్తీ ।
దర్శన మాత్రే మన కామనా పురతీ ॥ధృ॥ 1

రత్నఖచిత ఫరా తుజగౌరీ కుమరా ।
చందనాచీ ఉటీ కుంకుమ కేశరా ॥
హిరేజడిత ముకుట శోభతో బరా ।
రుణఝుణతి నుపూరే చరణీ ఘాగరియా ॥జయ॥ 2

లంబోదర పీతాంబర ఫణివర బంధనా ।
సరళ తోండ వక్ర తుండత్రి నయనా ॥
దాస రామాచా వాట పాహే సదనా ।
సంకష్టి పావావే నిర్వాణీ రక్షావే సురవరవందనా ॥జయ॥ 3

**తాత్పర్యము-**

1. వినాయకుని స్మరణ సుఖమును చేకూర్చును. దు-ఖమును హరింపచేయును. అతని సర్వాంగములు సింధూరOముతో సుందరముగా పూయబడినవి. కంఠమున ముత్యాలమాల మెరుస్తున్నది. ఓ మంగళ మూర్తి నీకు జయము గాక!
2. నిన్ను దర్శించునంతనే మనోరథములు సిద్ధించును.గౌరికుమారా! నీవస్త్రము రత్న ఖచితమైనది. నీకు పూయబడిన గంధము కుంకుమ కేసరితో మిళితమైనది. రత్నగుంపితమైన నీ కిరీటము మిక్కిలి ప్రకాశించుచున్నది. నీ పాదములయందు ధరించబడిన అందెలి 'ఝణ ఝణ' మని ధ్వనిచేయుచున్నవి. నీకు జయముగుగాక!
3. నీ బొజ్జపై ధరించిన పీతాంబరముపై నాగసర్పము బంధింపబడినది. త్రినేత్రుని పుత్రుడవగు నీ తొండము కొంతవరకు సూటిగాను పిమ్మట వక్రముగా ఉన్నది. ఈ రామదాసుని ఇంట నిలిచి సంకటములను తొలగించుము. ఆపదలనుండి కాపాడుము. నీకు జయము.